W W W.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

17-7-2025



### తిమ్మంపేట ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

అశ్వారావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలం తిమ్మంపేట గ్రామంలో పూర్తైన తిమ్మంపేట ఎత్తిపోతల పథకాన్ని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార ,పౌర సంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం ప్రారంభించారు .

09

# రిజర్వేషన్ ఖరారు దిశగా

## పెరిగిన స్థానిక సంస్థల రాజకీయ వేడి

- పాత రిజర్వేషన్ల రద్దు.. కొత్త వాటికే కసరత్తు
- గ్రామాల వారీగా సామాజిక న్యాయం అమలుకి సన్నాహాలు
- ఉత్కంఠతో ఎదురు చూస్తున్న స్థానిక నేతలు



07

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడైనా జరగబోతున్నాయన్న రాజకీయ ఉత్కంఠ మధ్య ప్రభుత్వం కీలక నిర్ణయాలకు శ్రీకారం చుడుతోంది. ముఖ్యంగా బీసీ వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు సిద్ధమవుతోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా బీసీలకు పెద్దపీట వేసేలా కాంగ్రెస్ ప్రభుత్వం ముందడుగు వేస్తోంది. ఇప్పటికే ఎన్నికల నిర్వహణకు అడ్డుగానే ఉన్న రిజర్వేషన్ల ప్రక్రియపై స్పష్టత రావడంతో స్థానిక సంస్థల సమరానికి రంగం సిద్ధమవుతోంది. పాత రిజర్వేషన్లను పూర్తిగా రద్దు చేసి కొత్త జనాభా ఆధారిత గణాంకాల ప్రకారం రిజర్వేషన్లను ఖరారు చేయనున్న నేపథ్యంలో గ్రామస్థాయి రాజకీయ నేతలు, ఆశావహులు ఉత్కంఠతో ఎదురు చూస్తున్నారు. నియోజకవర్గాల వారీగా సామాజిక న్యాయాన్ని ప్రతిఫలించేలా రిజర్వేషన్లు అమలు చేయనున్న ఈ ప్రక్రియ సమగ్రతకే మారుపేరు కావాలని ఆశాజనక వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

### సామాజిక న్యాయానికి ఊపు

బీసీ వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించనున్న నేపథ్యంలో ఈ వర్గాల్లో సర్వత్రా హర్షాతిరేకం వ్యక్తమవుతోంది. ఇప్పటివరకు తక్కువ ప్రాతినిధ్యం ఉన్న బీసీలకు న్యాయం చేయాలన్న సంకల్పంతో తీసుకుంటున్న ఈ చర్యకు పెద్ద ఎత్తున మద్దతు లభిస్తోంది. అంతేకాదు, మహిళలకు అన్ని కేటగిరీల్లో 50 శాతం రిజర్వేషన్ల అమలు కూడా ఖరారవుతున్నందున, సామాజికంగా వెనుకబడినవారికి ఈసారి ఎన్నికల్లో మంచి అవకాశం లభించనుంది.

### పాత రిజర్వేషన్లు రద్దు -కొత్త హంగులు

గత ప్రభుత్వ హయాంలో వరుసగా రెండు పర్యాయాలుగా అమలైన రిజర్వేషన్లను రద్దు చేయాలని ప్రస్తుత ప్రభుత్వం నిర్ణయించింది. ఇది అనేక మండలాల్లో స్థానిక నేతలకు నూతన అవకాశాలను కల్పించనుంది. గతంలో ఏ గ్రామానికి ఏ కులానికి రిజర్వేషన్ ఉండిందో ఇప్పుడు అది మారిపోయే అవకాశం ఉండడంతో, అన్ని వర్గాల అభ్యర్థులు కొత్తగా కసరత్తు ప్రారంభించారు.



10

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం

## ఇది మాటల ప్రభుత్వం కాదు.. చేతల ప్రభుత్వం..

- 3. 23 కోట్ల వడ్డీ లేని రుణాల పంపిణీ...
- ఇందిరా మహిళా శక్తి సంబరాల సభలో మంత్రి పొంగులేటి

అశ్వరావుపేట నియోజకవర్గ పరిధిలో దమ్మపేట మండలం దమ్మపేట గ్రామంలో గిరిజన జూనియర్ కళాశాల మైదానం లో ఇందిరా మహిళా శక్తి సంబరాలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం నుండి అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ ఆధ్వర్యంలో అన్నపురెడ్డిపల్లి, అశ్వరావుపేట, దమ్మపేట, చంద్రుగొండ మరియు ములకలపల్లి మండలాల మహిళా స్వయం శక్తి సంఘాలకు ఆటల పోటీలు, ముగ్గుల పోటీలు, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం కళాశాల మైదానంలో ఏర్పాటుచేసిన సభకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు.

గత ప్రభుత్వం 3075 కోట్లు పావలా వడ్డీకి సంబంధించిన బకాయిలు చెల్లించలేదని, ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకూ 865 కోట్లు పావల వడ్డీ కింద మహిళా సంఘాల ఖాతాల్లో జమ చేశామ న్నారు. అదేవిధంగా, మహిళా సభ్యుల బీమా పథకాన్ని పునరుద్ధరించి, సహజ మరణానికి రూ.2 లక్షలు, ప్రమాద మరణానికి రూ.10 లక్షల బీమా భద్రత కల్పించినట్లు చెప్పారు.

దమ్మపేట, మహా

# సిపిఐతో నా అనుబంధం కొనసాగుతుంది

- అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో సిపిఐకి ప్రాధాన్యత
- వైరా శాసన సభ్యులు రాందాస్ నాయక్

30 ఏళ్లుగా సిపిఐతో తనకు అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్నాయని, తాను ఎక్కడ ఉన్నా సిపిఐతో తన అనుబంధం కొనసాగుతుందని వైరా శాసన సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ తెలిపారు.

08



# ఇందిరా డెయిరీ నిధుల గుట్టురట్టు

- గ్రామదీపికల దోపిడీ - బాధితుల రోదన
- ఐకేపీ కార్యాలయం చుట్టూ మహిళల న్యాయపోరాటం

07





## కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి

**ఈ నెల 24 న జిల్లాకు మంద కృష్ణ మాదిగ రాకా**

**జిల్లా ఇంచార్జ్ రవి మాదిగ**

**టేకులపల్లి - మహా :** టేకులపల్లి మండలం మండల పరిషత్ కార్యాలయంలో విహెచ్పిఎస్, చేయూత పింఛన్ దారుల సమావేశం విహెచ్పిఎస్ జిల్లా నాయకురాలు బోడ అమ్మి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా ఇంచార్జ్ ములకలపల్లి రవి మాదిగ హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాక ముందు హామీల మీద హామీలు ఇచ్చి తీరా అధికారంలో రాగానే వాటిని నెరవేర్చకుండా మోసం చేస్తోందని అన్నారు. అధికారంలోకి వచ్చిన రోజు నుండి వికలాంగులకు రూ 6000 అలాగే మిగితా వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, నేత,గీత బీడీ కార్మికుల పెన్షన్ 4000 పెన్షన్ పెంచుతామని హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి దానిని నిలబెట్టుకోలేదని అన్నారు. ముఖ్యమంత్రి పదవి బోగం అనుభవిస్తున్నాడే తప్ప పెన్షన్ దారుల కష్టాల గురించి పట్టించుకోవడం లేదని అన్నారు. పెన్షన్ లు పెంచకపోతే లక్షలాది మంది పెన్షన్ దారులు కాంగ్రెస్ కు దూరం అవుతారని అన్నారు. పెన్షన్ దారుల పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 24 న జిల్లా సదస్సును నిర్వహిస్తున్నామని ప్రతి గ్రామం నుండి పెన్షన్ దారులు కదలి రావాలని పిలుపునిచ్చారు. ఈ జిల్లా సదస్సులో ముఖ్య అతిథిగా పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ పి సీనియర్ నాయకులు దేపంగి రమణయ్య మాదిగ, విహెచ్పిఎస్ జిల్లా నాయకులు డి సర్వేయ్య, రాజేష్, రమేష్, కృష్ణ, మోతి, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## 19న ఇల్లందులో జరుగు అరుణోదయ రాష్ట్రస్థాయి సదస్సు జయప్రదం చేయండి

**టేకులపల్లి - మహా :** దేశంలో అధికారంలో ఉన్న మతోన్మాద బీజేపీ నరేంద్ర మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాలు పాలనలో ప్రజల మౌలిక సమస్యలు పక్కనపెట్టి కార్పొరేట్ కంపెనీలకు పెట్టుబడిదారులకు ప్రజా సంపాదన దోచిపెట్టె ప్రజా వ్యతిరేక చట్టాలను తీసుకొస్తూ మోడీ ప్రభుత్వం అనేక కుట్రలు చేస్తుందని అరుణోదయ సాంస్కృతిక సమైక్య భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి మెంతెన కొండలరావు ఆరోపించారు. బుధవారం టేకులపల్లి మండలం ముత్యాలంపాడు గ్రామంలో కరపత్రాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ... ప్రజల జీవన ప్రమాణాలు దెబ్బతీస్తూ విభజించు పాలించు అనే నీతిని బిజెపి అవలంబిస్తుందని కలిసి ఉన్న ప్రజల మధ్య కులమతాలకు పేరుతో వైశామ్యాలు సృష్టిస్తూ దేశంలోని దళిత మైనార్టీలపై దాదులు చేసిందని ఫాసిస్ట్ పాలన కొనసాగిస్తుందని ఇందులో భాగంగానే అడవి ప్రాంతంలో పోలీసు మిలిటరీ బలగాలతో నింపి అడవిలో నివసిస్తున్న ఆదివాసులను హింసించి చంపుతున్నారని ప్రశ్నించే మేధావులను జైల్లో నిర్బంధిస్తున్నారని కళాకారులుగా దీనిని వ్యతిరేకించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భారత రాజ్యాంగంలోనే హక్కుల కోసం నిర్వహించే ఉద్యమానికి ప్రజలంతా ఆసరాగా నిలవాలని జులై 19న ఇల్లందులో జరుగు రాష్ట్రస్థాయి అరుణోదయ సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిస్తున్నాం. ఈ కార్యక్రమంలో కోట ప్రభాకర్ సుంకరి ఉపేందర్ అవినాష్ చంద్రకళ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



# పేదల సొంతింటి కల కాంగ్రెస్‌తోనే సాధ్యం

**ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య**



**టేకులపల్లి - మహా :** టేకులపల్లి మండలం సులానగర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన కార్యక్రమంలో ఇల్లందు కోరం కనకయ్య హాజరై లబ్ధిదారులతో భూమి పూజ పాల్గొన్నారు ఈ సంద ర్భంగా మాట్లాడుతూ... దేశంలో ఎక్కడ లేని విధంగా నిరుపేదలకు అయిదు లక్షల రూపాయలను ఇండ్లు నిర్మించుకునేందుకు ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సహాయాన్ని అందిస్తుందని ఇచ్చిన ప్రతీ ఒక్క హామీని ఒక్కొకటికగా ప్రజలకు అందచేస్తూ చిత్తశుద్ధితో ప్రభుత్వానికి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ ఎమ్మార్వో వీరభద్రం, ఎంపీడీఓ మల్లీశ్వరి, టేకులపల్లి హౌసింగ్ ఏఈ గణేష్, పిఎసిఎస్ చైర్మన్ లక్కినేని సురేందర్, మం డల అధ్యక్షులు దేవా నాయక్, నాయకులు ఈది గణేష్, పోశాలు, రెడ్యానాయక్, భద్రు నాయక్,మాజీ సర్పంచ్ బుజ్జి – శివ, ఊళ్ళోజి ఉదయ్, ఆత్మ కమిటీ చైర్మన్ బోడ మంగీలాల్, బండ్ల రజినీ శ్రీనివాస్, సరిత, బోడ్డు అశోక్, చెన్నయ్య, బానోత్ రవి,మాజీ ఎంపీటీసీ శంకర్, రాసమళ్ళ నర్సయ్య, గురవయ్య, రాం దాస్, వీరభద్రం, హనుమంతు, మూడ్ సంజయ్, నాని, బాలకృష్ణ, నాగేశ్వరావు, శివ లాల్, భీముడు, సక్రు,కల్తీ కృష్ణ, బన్సీలాల్, సుధీప్ పాల్గొన్నారు.

## గోపాలరావుపేటలో విద్యుత్ పోల్స్ నిర్మాణం





**కూసుమంచి, జులై 16, మహా:** కూసుమంచి మండలం గోపాలరావుపేట గ్రామంలో బుధవారం నూతనంగా విద్యుత్ పోల్స్ ను ఏర్పాటు చేశారు. గ్రామంలో విద్యుత్ సమస్య ఉండటంతో గ్రామస్తుల అభ్యర్థన మేరకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి తెలియపరచగా వారు స్పందించి వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి గ్రామంలో కావలసిన విద్యుత్ లైన్లో మార్పుకు ఆదేశించారు. దీంతో కూసుమంచి ఏడీఏ కోక్య నాయక్ ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ ఉద్యోగులు గ్రామంలో కొత్త లైన్లు ఏర్పాటు, అవసరమైన చోట స్తంభాల ఏర్పాటు చేశారు. దీంతో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. లైన్ మెన్ కమలాకర్, ఇంటూరి పుల్లయ్య, కన్నయ్య, కొండయ్య పాల్గొన్నారు



# భక్తులకు సౌకర్యంగా వాష్ రూమ్స్

**మహా భద్రాచలం:** భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దర్శనానికి వచ్చే భక్తులకు సౌకర్యంగా ఉండేలా టాయిలెట్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు అన్నారు. బుధవారం నాడు భద్రాచలం పట్టణంలోని రెవెన్యూ గెస్ట్ హౌస్ ఎదురుగా, కూనవరం రోడ్డులోని డిగ్రీ కాలేజ్ ఎదురుగా ఐ టి సి సి ఎస్ ఆర్ నిధులు 65 లక్షల రూపాయల వ్యయంతో నిర్మాణం చేపట్టిన మరుగుదొడ్లను ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్ర స్వామి కొలువై ఉన్న భద్రాచలంలో ప్రతి సంవత్సరం ముక్కోటి ఏకాదశి, శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం మహెూత్సవాలకు ఖండంతరాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు కుటుంబ సమేతంగా వచ్చి స్వామివారి తెప్పోత్సవం, ఉత్తర ద్వారా దర్శనం, శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం పట్టాభిషేకం మహెూత్సవానికి వస్తూ ఉంటారని, వచ్చిన భక్తులు తప్పనిసరిగా గోదావరిలో స్నానమాచరించిన తరువాతనే స్వామివారి దర్శనం చేసుకుంటారని అన్నారు. భక్తులకు మరియు మహిళలకు సౌకర్యవంతంగా ఉండేలా గోదావరికి వెళ్లే దారిలో మరియు బస్టాండ్ ఎదురుగా, కూనవరం రోడ్ లోని డిగ్రీ కాలేజ్ సమీపంలో టాయిలెట్లు నిర్మాణం చేపట్టి ప్రారంభించడం జరిగిందని అన్నారు. టాయిలెట్లు నిర్వహణ చేపట్టే సిబ్బంది టాయిలెట్లు ప్రతిరోజు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, ఈ కార్యక్రమంలో భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు, గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాస్, ఐ టి సి అధికారులు శ్యామ్ కిరణ్, చంగల్ రావు హరిప్రసాద్ పాల్గొన్నారు.

# ఖబడ్దార్ జగదీష్ రెడ్డి

## మంత్రి పొంగులేటిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు..

## కూసుమంచి మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడు బెజవాడ శ్రీకాంత్



**కూసుమంచి, జులై 16, మహా:** పదవి లో ఉన్నప్పుడు చేపట్టిన సంస్కరణలు, నిర్ణయాలతో పది మందికి మేలు జరగాలని కోరుకునే వ్యక్తి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అని కూసుమంచి మండలం సోషల్ మీడియా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ అన్నారు.. అలాంటి వ్యక్తి వ్యక్తి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన జగదీష్ రెడ్డి వ్యాఖ్యలు తీవ్రంగా ఖండించారు.. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎదుగుదల చూసి ఓర్వలేక చేస్తున్న జగదీశ్ రెడ్డి ఖబడ్దార్.. పొంగులేటి చరిష్మా ఏంటో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు, నిత్యం ప్రజలతో మమేకమయ్యే మంత్రి పై నిందలు వేస్తారా అని హెచ్చరించారు. పొంగులేటి శ్రీనన్న పై మరోసారి ఎలాంటి వ్యాఖ్యలు చేసిన ఊరుకునేది లేదని హెచ్చరించారు...

# పాలేరు వాసికి ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్



**కూసుమంచి, జులై 16, మహా:** ఖమ్మం జిల్లా, కూసుమంచి మండలం, పాలేరు గ్రామానికి చెందిన అనంతుల మహేష్ గౌడ్ ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి గౌరవ డాక్టరేట్ (పీ.హెచ్.డీ) పొందారు. తను చేసిన పరిశోధనల్లో, "బయ్యారం ప్రాంతంలోని ఇనుప ధాతువు పై భూగర్భ రసాయన శాస్త్రంలో ప్రత్యేక అధ్యయనం" అనే అంశంపై చేసిన లోతైన పరిశోధనకు గుర్తింపుగా ఈ గౌరవం లభించింది. ఈ పరిశోధనకు మార్గదర్శకులుగా ఉన్న ప్రొఫెసర్ %దీ%. శ్రీనివాస్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే, ఎప్పటికప్పుడు ప్రోత్సహించిన తన కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మహేష్ గౌడ్ మాట్లాడుతూ ః ఒక సామాన్య నిరుపేద కుటుంబం నుండి ఎన్నో కష్టాలు అధిగమించి ఈ స్థాయిని చేరడం గొప్ప అనుభవం... అలాగే "అసిస్టెంట్ ప్రొఫెసర్గా నా విద్యా ప్రయాణాన్ని కొనసాగించడం నా జీవిత లక్ష్యం. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సైంటిఫిక్ గైడెన్స్ ఇవ్వడమే నా ఆశయం" అని పేర్కొన్నారు. ఈ అరుదైన ఘనతతో పాలేరు గ్రామానికి పేరు తెచ్చిన అనంతుల మహేష్ గౌడ్ ని పలువురు ప్రజాప్రతినిధులు, బంధుమిత్రులు, విద్యావేత్తలు అభినందించారు.

# ముదిగొండ గిరధావరి1గా కళ్యాణి బాధ్యతలు

**ముదిగొండ జూలై 16 మహా:** మండల కేంద్రమైన ముదిగొండ తాసిల్దార్ కార్యాలయంలో నూతన గిర్దావరి1గా కళ్యాణి బుధవారం బాధ్యతలు స్వీకరించారు.ఇక్కడ గిర్దావరిగా పనిచేసిన ఎస్కే వహీదా బదిలీపై ఖమ్మం ఆర్డీఓ కార్యాలయానికి వెళ్లారు.ఖమ్మం ఆర్డీఓ కార్యాలయంలో పనిచేస్తున్న కళ్యాణి ఆమె స్థానంలో ముదిగొండ గిర్దావరిగా బాధ్యతలు చేపట్టారు.తాహశీల్దార్ కొక్కుల సునీతఎలిజిబెత్ పాటు,కార్యాలయ సిబ్బంది ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.



# పెద్దమండవలో వ్యవసాయ కార్మిక సంఘం సదస్సు

**ముదిగొండ జూలై 16 మహా:** మండలపరిధిలో పెద్దమండవ గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా సంఘం మండల కార్యదర్శి వేల్పుల భద్రయ్య మాట్లాడుతూ వ్యవసాయ కార్మికులు సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమించా లన్నారు.కూలి రేట్లు పెంపుదలకు సమ్మె చేయాల న్నారు.కూలీలకు రోజు కూలి రూ 600 ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తానని హామీ ఇచ్చిన రూ 12 వేలు అందజేయాలన్నారు.రేషన్ కార్డులు అర్హత ఉన్న వారికి మంజూరు చేయాలన్నారు.అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ కమిటీని నూతనంగా ఎన్నుకు న్నారు.ఈకార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కందిమల్ల తిరుపతి,మరికంటి వెంకన్న,రైతు సంఘం మండల కమిటీ నాయకులు యడ్లపల్లి నరసింహారావు, మాదారపు సత్యనారాయణ,గుత్తికొండ మంగయ్య పలువురు మహిళలు పాల్గొన్నారు.



# మోరంపల్లి బంజర సంతలో అక్రమాల కలకలం

## పశువుల సంతపై అనుమానాల ముసురు

## సంత కాంట్రాక్టర్ దుర్వినియోగంపై స్థానికుల ఆగ్రహం

### ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్న అక్రమ సంతల వసూళ్లు

**భద్రాచలం, మహా:** ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని బూర్గంపాడు మండల పరిధిలో ఉన్న మోరంపల్లిబంజర గ్రామ సంత మార్కెట్‌లో ఇటీవల అక్రమ కార్యకలాపాలు పుంఖాను పుంఖాలుగా వెలుగులోకి వస్తున్నాయి. ఈ ప్రాంతానికి రెండవ అతి పెద్ద సంతగా పేరొందిన ఈ పశు%-%కూరగాయల మార్కెట్ ఆదాయపరంగా గ్రామ పంచాయతీకి ప్రధాన వనరు కావాల్సిన సమయంలో, సంత నిర్వహణలో అవకతవకలు ప్రభుత్వ ఖజానాపైనా, గ్రామ అభివృద్ధిపైనా ప్రతికూల ప్రభావం చూపిస్తున్నాయి. అధికారుల నిర్లక్ష్యం, కొన్ని ప్రబల వర్గాల మద్దతుతో కొన్ని రోజులుగా సంత నిర్వహణ క్రమవ్యతిరేకంగా సాగుతోందన్న ఆరోపణలు పెరిగిపోతున్న నేపథ్యంలో ఈ వ్యవహారం మరింత వివాదాస్పదంగా మారింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రెండవ అతి పెద్ద సంత మార్కెట్‌గా పేరు గాంచిన మోరంపల్లిబంజర సంతలో అనేక అక్రమాలు వెలుగుచూస్తున్నాయి. అధికారికంగా 2005%-%26 ఆర్థిక సంవత్సరానికి అనుగుణంగా ఈ గ్రామంలో గురువారము పశువుల సంత, శుక్రవారము కూరగాయల సంత నిర్వహించాల్సి ఉండగా, ప్రస్తుత సంవత్సరానికి సంత నిర్వహణ కాంట్రాక్టును పొందిన ఓ వ్యక్తి స్థానికంగా పలువురి అండదండలతో బుధవారం



కూడా అదనంగా పశువుల సంత నిర్వహిస్తూ ప్రభుత్వానికి లక్షల్లో ఆదాయాన్ని కోల్పిస్తున్నాడని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రతి బుధవారం అదనంగా నిర్వహిస్తున్న పశువుల సంత ద్వారా సంత కాంట్రాక్టర్ అక్రమంగా రుసుం వసూలు చేస్తున్నాడని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ అదనపు రోజున అమ్ముడుపోయే ప్రతి పశువు మీద ఆదాయపు రశీదులు లేకుండా నగదు వసూళ్లు జరుగుతున్నట్లు చెబుతున్నారు. ఇది ఏకకాలంలో ప్రభుత్వానికి నష్టం, కాంట్రాక్టర్‌కు లాభం అన్నమాట. ఈ పరిస్థితిని పంచాయతీ కార్యదర్శికి పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ, ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నది ప్రజల వాదన. మరింతగా ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే, గురువారం రోజున సంత మార్కెట్‌కు వచ్చి ఈ వ్యవహారాన్ని కవర్ చేయడానికి వచ్చిన ఓ స్థానిక విలేకరిపై సంత నిర్వాహకులు దౌర్జన్యానికి పాల్పడ్డారు అనే సమాచారం కలకలం రేపుతోంది. విలేకరి భద్రతపైనే ప్రశ్నలు తలెత్తుతున్న వేళ, ఈ దాడి వెనక అసలు కారణాలేంటి? అధికారుల నిస్సహాయతకి మూలాలేంటి? అనే సందేహాలు గాఢమవుతున్నాయి.

#### పంచాయతీ అప్రతిభ.. మద్దతు ఎవరికి?

బుధవారం జరిగే పశువుల సంతను ప్రోత్సహిస్తున్న శక్తులు ఎవరు? గ్రామ పంచాయతీ వారు రశీదులు ఇవ్వకుండా జరుపుతున్న బుధవారం సంతలో అమ్ముడుపోతున్న పశువులపై రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం ఎలా వస్తుంది? గ్రామ అభివృద్ధి ఖాతాలోకి ఎంత వసూలవుతుంది? అనే ప్రశ్నలకు స్పష్టత లేదు. పశువుల కొనుగోలుదారులు, విక్రేతలు చెల్లిస్తున్న నగదు ఎవరికి చేరుతోంది? ప్రభుత్వ ఖాతాలోకి వస్తోందా లేదా అనే అంశం పలు అనుమానాలకు తావిస్తోంది.

#### చర్యలు తీసుకుంటామన్న పంచాయతీ కార్యదర్శి

ఈ అంశంపై స్పందించిన పంచాయతీ కార్యదర్శి భవాని మాట్లాడుతూ – "బుధవారం అదనంగా సంత నిర్వహిస్తున్న నిర్వాహకులపై గతంలోనూ నోటీసులు జారీచేశాం. కానీ వారు తీరు మార్చలేదు. చట్టపరమైన చర్యలు తప్పవు" అని తెలిపారు. కాని ఇప్పటి వరకు తీసుకున్న చర్యలన్నీ పేపర్ పై మాత్రమే కనిపిస్తున్నాయి. కార్యాచరణలో స్పష్టత లేకపోవడంతో కాంట్రాక్టర్ బలపడుతూ, పంచాయతీ నిష్క్రియంగా మారుతోంది.

## పిహెచ్సిని అకస్మికంగా తనిఖీ చేసిన ఎన్సిడి అధికారి

**ముదిగొండ జూలై 16 మహా:** మండల కేంద్రమైన ముదిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పిహెచ్సి)ను నాన్ కమ్యూనికేబుల్ డిసీస్ (ఎన్సిడి) ప్రోగ్రాం జిల్లా అధికారి డాక్టర్ రామారావు బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈసందర్భంగా ల్యాబ్, ఫార్మసీ,వ్యాక్సిన్ గదులను తనిఖీ చేసి సంబంధిత రికార్డులను పరిశీలించారు. అనంతరం వైద్యాధికారి డాక్టర్ అరుణాదేవితో ఆయన మాట్లాడారు. హైపర్ టెన్షన్,షుగర్,బిపి మందులను సకాలంలో రోగులకు అందించాలన్నారు. తినే ఆహారంలో ఉప్పు తగ్గించుకోవాలని,ప్రతిరోజు వ్యాయామం చేస్తూ జీవన విధానాన్ని మార్చు చేసుకుంటే రోగాలను దూరం చేసుకోవచ్చని ఆయన ప్రజలకు సూచించారు. ఈకార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ రెడ్డిబోయిన రామారావు, ఫార్మసిస్ట్ సత్యవతి,స్టాఫ్ నర్స్ నాగరాజకుమారి తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ విద్యా సంస్థలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

**మహా భద్రాచలం:** ప్రభుత్వ విద్యా సంస్థలలో మౌలిక సదుపాయాల కోసం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నిధులు కేటాయించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పుల రవీందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.. ప్రభుత్వ విద్యా సంస్థల్లో కనీస మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని,. రాష్ట్రంలో ముఖ్యమైన విద్యా శాఖ కు నేటికీ విద్యా శాఖ మంత్రి ని కేటాయించపోవాడం సిగ్గుచేటునని ఎద్దేవా చేశారు. దూర ప్రాంతాల నుండి బస్సుల్లో వచ్చే విద్యార్థులకు ఉచితంగా బస్సు పాసులు అందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని,విద్యారంగం లో నెలకొన్న విద్యా రంగ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో జిల్లా స్థాయి అధికారుల ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండాలని సంక్షేమ హాస్టళ్లలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రంజిత్, సంతోష్, సతీష్,ప్రభాస్, ఉమా,పద్మావతి శ్రీలక్ష్మి,జస్మిక,జ్యోతిక,సుధారాణి సానియా తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యోగులకు ఆత్మీయ వీడ్కోలు

**ముదిగొండ జూలై 16 మహా:** ముదిగొండ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో గత 3 సంవత్సరాలుగా రెవిన్యూ ఇన్స్పెక్టర్ -1 గా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి మండల ప్రజలకు సేవలందించి ఖమ్మం జిల్లా రెవిన్యూ డివిజనల్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా బదిలీపై వెళ్తున్న రెవిన్యూ అధికారి వహీదా సుల్తానా మరియు గతంలో ఏఎస్ఓ గా విధులు నిర్వహించి రెవిన్యూ డివిజనల్ ఉపగనాంక అధికారిగా బదిలీపై వెళ్లిన సుమన్, ఖమ్మం అర్బన్ కి బదిలీ అయిన భూ భారతి ఆపరేటర్ ప్రవీణ్ లకు తహశీల్దార్ ఆధ్వర్యంలో వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసారు అనంతరం తహశీల్దార్ సునీతా ఎలిజబెత్ మరియు రెవిన్యూ సిబ్బందితో కలిసి వారిని ఘనంగా శాలువాతో సత్కరించి స్వీట్లు తినిపించి అభినందించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ కె లక్ష్మీ,రెవిన్యూ ఇన్స్పెక్టర్లు కళ్యాణి,ప్రసన్న కుమార్ రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ బడులను బలోపేతం చేసేందుకు సహకరించాలి

**నేలకొండపల్లి, జూలై 16 మహా:** ప్రభుత్వ బడులను బలోపేతం చేసేందుకు స్థానికులు సహకరించాలని నేలకొండపల్లి మండల విద్యాశాఖాధికారి బి.చలపతి రావు కోరారు. మండలం లోని కట్టుకాచారం పాఠశాల విద్యార్థులకు బ్యాగ్లు పంపిణీ చేశారు. చేతన ఫౌండేషన్ మరియు స్థానిక పాఠశాల ఉపాధ్యాయుడు ఇటిక్యాల సురేష్ లు సంయుక్తంగా విద్యార్థులకు స్కూల్ బ్యాగ్లను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...ప్రభుత్వ పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములు అవుతున్నా చేతన ఫౌండేషన్ మరియు అలాగే స్థానిక పాఠశాల ఉపాధ్యాయుడు సురేష్ తనకెందుకులే అనుకోకుండా బ్యాగ్ల కొనుగోలుకు 50 శాతం 'అందించినందుకు ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వం కార్పోరేట్ స్థాయిలో బడులలో సౌకర్యాలు కల్పిస్తుందని అన్నారు. అదే విధంగా స్థానికులు కూడ భాగస్వామ్యులు కావాలని సూచించారు.

# ప్రేమ వ్యధలో యువకుడి విషాదాంతం

## తల్లిదండ్రుల బెదిరింపులు - యువకుడి ఆత్మహత్య

## ప్రేమించినందుకే జీవితాన్ని కోల్పోయిన విఘ్నేష్

ఖమ్మం క్రైమ్, మహా: ప్రేమించినందుకు ఓ యువకుడి ప్రాణం తీసిన ఘటన ఖమ్మం జిల్లా లో దారుణంగా చోటుచేసుకుంది. ఖమ్మం రూరల్ మండలం పడమటి తండాకు చెందిన యువకుడు విఘ్నేష్ చారి (20) ప్రేమ వ్యవహారాన్ని తట్టుకోలేని యువతి తల్లిదండ్రుల బెదిరింపుల మధ్య ఆత్మహత్యాయత్నానికి పాల్పడి, చివరికి మృతి చెందాడు. ఈ ఘటన బుధవారం వెలుగు చూసింది. వివరాల్లోకి వెళితే, విఘ్నేష్ ఖమ్మం పట్టణంలో వెల్డింగ్ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో అక్కడే నివసించే ఓ ముస్లిం యువతితో అతనికి పరిచయం ఏర్పడింది. వారి మధ్య సన్నిహితత పెరిగి ఫోన్ సంభాషణలు కొనసాగించడంతో, యువతి తల్లిదండ్రులు పఠాన్ రఫీ, షకీలా ఆగ్రహంతో స్పందించారు. ఈ నెల 1వ తేదీన విఘ్నేష్‌ను కలిసి తీవ్రంగా మందలించి, "నువ్వు చచ్చిపో... లేకపోతే మేమే చంపుతాం" అంటూ బెదిరించి, దాడి చేసినట్లు సమాచారం. వారిచే భయభ్రాంతికి గురైన విఘ్నేష్, రెండు రోజులకు, అంటే ఈ నెల 3న కలుపు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. పరిస్థితిని గమనించిన కుటుంబ సభ్యులు అతనిని ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అయితే చికిత్స పొందుతూ బుధవారం ఉదయం విఘ్నేష్ మృతిచెందాడు. విషయం తెలిసిన వెంటనే



మృతుడి తల్లి తుమోజు సరస్వతి ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రేమ పేరుతో మత భేదాల నేపథ్యంలో యువతిపై పెరిగిన ఆగ్రహం, ఆమె తల్లిదండ్రుల క్రూరంగా స్పందించడం ఓ యువకుడి జీవితాన్ని మింగేసింది. బాధిత కుటుంబం కన్నీటి నడకలో ఉంటుంది. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ప్రేమించడమే నేరమా? అని పలువురు యువత ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ప్రేమ వ్యవహారాలను కుటుంబాలు అర్థం చేసుకోలేకపోతే, ఇటువంటి సంఘటనలు మరింత పెరిగే ప్రమాదం ఉందని, సమాజం దృష్టిని మార్చాల్సిన అవసరం ఉందని విశ్లేషకులు చెబుతున్నారు. పరిపూర్ణ ప్రేమకు అడ్డుకట్టలు పెడుతున్న రాష్ట్రీయ, మతపరమైన భావాలపై నిష్పాక్షిక దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని మృతుడి తల్లిదండ్రులు కోరుతున్నారు.

# సామాజిక జాతీయ సేవా అవార్డు గ్రహీత బాబురావుకు సన్మానం



నేలకొండపల్లి, జులై 16 మహా: సామాజిక సేవా జాతీయ అవార్డు గ్రహీత బొడ్డు బాబురావు ను ఆదర్శంగా తీసుకోవాలని హైద్రాబాద్ అదనపు డీసీపీ (ట్రాఫిక్) తేజావత్ రామదాసు సూచించారు. మండలం కేంద్రంలో జరిగిన ' కార్యక్రమంలో విద్యా సేవా మరియు, ఉత్తమ సామాజిక సేవా అవార్డు గ్రహీత బొడ్డు బాబురావు ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... దివ్యాంగుడైన బాబురావు చేస్తున్న సేవలు ప్రశంసనీయం అన్నారు. 52 సార్లు రక్తదానం చేసి అనేక మంది ప్రాణాలను కాపాడారని తెలిపారు. విద్యార్థులను గురుకులాలు, ఇతర పాఠశాలలో చేర్పించేందుకు స్వయంగా దగ్గర ఉండి ఏర్పాట్లు చేయటం, వారికి అవసరమైన సహాయం ను అందించటం నిజంగా ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. సేవా కార్యక్రమాలు చేయటానికి అంగ వైకల్యం అడ్డుకాదని నిరూపిస్తున్నారని అన్నారు. కరోనా సమయంలో పేదలకు నిత్యవసర సరుకులు, వైద్యశాలలో రోగులకు పండ్లు, పంపిణీ ఇతరత్రా సేవా కార్యక్రమాలు చేయటం చాలా సంతోషంగా ఉందని అన్నారు. సేవలు మరింతగా చేపట్టి స్ఫూర్తిదాయంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెల్లగొర్ల లింగస్వామి, నాగేశ్వరరావు, చిన్ని కృష్ణయ్య, తేజావత్ భిక్షం నాయక్, రామచంద్రనాయక్, ధర్మ , మాజీ సర్పంచ్ సుధాకర్ తేజ,కొమ్ము రమ, తార తదితరులు పాల్గొన్నారు.

# యస్‌బిఐటిలో కృత్రిమ మేధ ప్రశంసా దినోత్సవ వేడుకలు



ఖమ్మం సిటీ, మహా: ప్రపంచ గతిని మార్చగల శక్తి కృత్రిమ మేధకు ఉందని యస్.బి.ఐ.టి. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. బుధవారం స్థానిక కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన కృత్రిమ మేధ ప్రశంసా దినోత్సవ వేడుకలలో పాల్గొన్న కృష్ణ డిప్లొమా విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ రేపటి భవిష్యత్తును నేటి ఆవిష్కరణలు నిర్ణయిస్తాయని తెలిపారు. ఇంటర్నెట్ తర్వాత విప్లవాత్మక మార్పులను కేవలం కృత్రిమ మేధనే సాధించగలిగిందని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సి.యస్.ఈ. (ఏఐ అండ్ ఎంఎల్) విభాగ అధిపతి డా? కె. స్ఫూర్తి మాట్లాడుతూ అతిచిన్న స్పామ్ ఫిల్టర్స్ నుండి అత్యంత కఠినమైన రోబోటిక్స్, సెల్ఫ్ డ్రైవింగ్ కార్స్ మరియు రక్షణ రంగంలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ప్రాముఖ్యతను తెలియజేసారు. కళాశాల సి.యస్.ఈ. విభాగపు అధిపతి డా సుప్రియా మీనన్ తన ప్రెజెంటేషన్ ద్వారా మరింత లోతుగా విద్యార్థులకు ఏఐ ఉపయోగాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా ఎ.వి.వి. శివ ప్రసాద్, డా జె. రవీంద్రబాబు, డిప్లొమా ఇంఛార్జ్ జహీరుద్దీన్, వివిధ విభాగాల అధిపతులు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజుకు ఆహ్వానం



ఖమ్మం, మహా: బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను హైదరాబాద్ కార్యాన్ బంజావాడి శ్రీశ్రీశ్రీ బంగారు మైసమ్మ దేవాలయం కమిటీ ప్రముఖులు మర్యాదపూర్వకంగా కలిశారు. దేవాలయం కమిటీ సలహాదారు ఏస్.సత్యనారాయణ, అధ్యక్షులు కే.భిక్షపతి, ఉపాధ్యక్షులు ఏ.వినాయకరావు, కార్యనిర్వాహక సహ కార్యదర్శి వీ.క్రాంతి, కార్యదర్శి రాకేష్, సురేష్ తదితరులు ఎంపీ రవిచంద్రను బుధవారం కలిసి ఈనెల 20వతేదీన జరిగే బోనాల జాతరకు ముఖ్య అతిథిగా హాజరు కావలసిందిగా కోరుతూ సాదరంగా ఆహ్వానించారు.

# సాగునీళ్లపై మళ్లీ తెలంగాణ.. ఆంధ్ర వివాదం

## భద్రాద్రి నీళ్ల తరలింపుపై బీఆర్ఎస్ నేత సంజీవ నాయక్ ఆగ్రహం



ఇల్లెందు, మహా: సీతారామ ప్రాజెక్ట్ ద్వారా భద్రాద్రి జిల్లా సాగునీళ్లను ఆంధ్రప్రదేశ్‌కు తరలిస్తున్న చర్యలను బీఆర్ఎస్ తీవ్రంగా ఖండించింది. బుధవారం ఇల్లెందులో జరిగిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సంజీవ నాయక్ తీవ్ర స్థాయిలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై ప్రశ్నలు సంధించారు. "తెలంగాణ ఉద్యమం నీవు, నీళ్లు, నియామకాల కోసం జరిగింది. కానీ నేడు వాటినే తిరిగి ఆంధ్రాకు ఇస్తున్నారని" ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సంజీవ నాయక్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లా ముగ్గురు మంత్రులు ఈ వ్యవహారంలో పూర్తిగా మౌనంగా ఉండటం దారుణమని, వారే భద్రాద్రి జిల్లాకు వచ్చిన నీళ్లను ఆంధ్రకు తరలిస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయని అన్నారు. "ప్రస్తుత ప్రజా ప్రతినిధులు ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా నడుచుకుంటున్నారు. సాగునీళ్ల నశించే ప్రమాదం ఏర్పడుతోంది. ఈ విధంగా సాగితే కేసీఆర్ నాయకత్వంలో మరో ఉద్యమానికి సిద్ధంగా ఉండాలని ప్రజలు నిశ్చయించుకోవాలి," అని ఆయన హెచ్చరించారు.బయ్యారం మండలంలో కేసీఆర్ శవయాత్రకు కాంగ్రెస్ నాయకులు పూనుకోవడాన్ని తీవ్రంగా ఖండించిన సంజీవ నాయక్, "గత పదేళ్లుగా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, నాయకులంతా బీఆర్ఎస్‌లోనే ఉన్నారు. వారికి రాజకీయ మరిణాలే మిగిలాయి. శవయాత్ర చేయాల్సింది కాంగ్రెస్ మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలు," అని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఎస్. రంగనాథ్, అబ్దుల్ నబీ, భీమల సత్యనారాయణ పాల్గొన్నారు.

# వృత్తి నైపుణ్యం పెంచుకోవాలి




**కారేపల్లి, మహా :** ఫోటో, వీడియోగ్రాఫర్లు సాంకేతికతను అందిపుచ్చుకొని వృత్తినైపుణ్యం పెంచుకోవటంతోనే భవిష్యత్తు ఆదారపడి ఉందని ఫోట్ అండ్ వీడియో గ్రాఫర్స్ వేల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.కె.హుస్సెన్ అన్నారు. కారేపల్లి మండల ఫోటోగ్రాఫర్స్ వేల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణస్వీకారోత్సవం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు హుస్సెన్ మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్లకు వృత్తే ఆస్తి అని దానిలో సృజనాత్మకత చూపగల్గితే అందరి అభిమానంతో పాటు తన అభివృద్ది కి బాటలు వేస్తుందన్నారు. నేడు ఫోటో, వీడియో గ్రాఫర్లు అనేక సవాళ్లు ఎదుర్కొంటున్నారన్నారు. సాంప్రదాయ చిత్రీకరణతో పాటు కస్టమర్ల అభిష్టం మేరకు సాంకేతికతను జోడిరచాల్సి ఉంటుందన్నారు. ఫోటో, వీడియో గ్రాఫర్ల సంక్షేమానికి కుటుంబ భరోసా పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. రూ.10 కట్టితో రూ.1.70 లక్షలు భీమా, రూ.100 కడితో రూ.2.50లక్షలు భీమ కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు 138 మంది మృతుల కుటుంబాలకు సుమారు రూ.3 కోట్లు పంపిణి చేసినట్లు తెలిపారు. కుటుంబ భరోసాకు ప్రత్యేక యాప్‌ను వినియోగిస్తున్నట్లు తెలిపారు.

# జగదీష్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలి



**నేలకొండపల్లి, జులై 16 మహా:** రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి జగదీష్రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు రావెళ్ల కృష్ణారావు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు..రాష్ట్రం ను అభివృద్ధి పధంలో తీసుకెళ్తుంటే జగదీష్రెడ్డి కి తట్టుకోలేక పోతున్నారని అన్నారు. అక్కసుతో మత్రిభమించి మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. బహిరంగ క్షమాపణ చెప్పకోతే తగిన ' బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ విలేకర్ల సమావేశంలో నాయకులు కడియాల నరేష్, మారగాని అంజయ్య, గుండా బ్రహ్మం, చెరుకూరి వీరభద్రం పాల్గొన్నారు.

# శాకాంబరి అవతారంలో పెద్దమ్మతల్లి



**కారేపల్లి, మహా :** కారేపల్లి శ్రీ పెద్దమ్మతల్లిని బుధవారం శాకాంబరిగా అలంకరించారు. ప్రతి ఏటా ఆషాఢమాసం బుధవారం అమ్మవారిని శాకాంబరిగా అలంకరిస్తారు. ఆలయ అర్చకులు మల్లిఖార్జునశర్మ ఆధ్వర్యంలో అమ్మవారిని కూరగాయలతో ఆలంకరించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. శాకంబరిగా అలంకరించిన అమ్మవారి దర్శనం కోసం భక్తులు తరలి వచ్చారు. కమిటీ అధ్యక్షులు పెర్ని వెంకటేశ్వర్లు, తురక నారాయణ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు.

# రైతు సంక్షేమంకోసం పాస్టర్ల ప్రార్ధనలు



**కారేపల్లి, మహా :** రైతు సంక్షేమ కోసం సింగరేణి మండల పాస్టర్స్ ఆధ్వర్యంలో బుధవారం ఏసుక్రీస్తు ప్రార్థనా మందిరం, సీతారాంపురంలో పాస్టర్ బాబు రావు ఆధ్వర్యంలో మండల సేవకులు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్బంగా ఫెలోషిప్ అధ్యక్షులు తన్నీరు మధుసూదన్‌రావు మాట్లాడుతూ ప్రజలు కులమతాలకు అతీతంగా ఐకమత్యం కలిగి ఉండాలని ఆకాంక్షించారు. రైతులు బాగుంటేనే దేశం బాగుంటుందన్నారు. సేవకులు జాలి ప్రేమ కరుణ కలిగి నడుచుకుంటూ అనాధలకు, పేదలకు, దిక్కులేని వారిని ఆదరించమని బైబిల్ చెప్పుతుందని ఆ ప్రకారముగా సేవకులు నడుచుకోవాలని సూచించారు. ఫెలోషిప్ మండల ప్రెసిడెంట్ ప్రేమ్ సాగర్, కార్యదర్శి విలియం కేరి, గౌరవ అధ్యక్షులు పాల్ రాజ్ , భక్త సింగ్, సాల్మన్, కమలాకర్, లాజరు, ప్రసాద్, స్టీఫెన్ పాల్, సుదర్శన్ జాన్ ప్రకాష్, సువర్ణ రాజు తదితరులు పాల్గొన్నారు.

# వానలు లేక అన్నదాత దిగాలు

## ఎండిపోతున్న నారుమడులు.... వడలిపోతున్న పత్తి చేలు

## 21 మండలాల్లో లోటు వర్షపాతం... 45 రోజులు దాటినా బారి వర్షాలేవీ



**ఖమ్మం, మహా:** వానాకాలం అనగానే అన్నదాతకు ఆశలు, పంటలకు ఊపిరిలాంటిదైన వర్షాలు, భూమికి పునర్జీవం... ఇవన్నీ ఊహించుకుంటాం. కానీ ఈసారి వానాకాలం తడిపెట్టకుండా తరిమికొట్టేసింది. మే నెలలో కురిసిన తొలి వానలతో హర్షాతిరేకంగా సాగు పనులు ప్రారంభించిన రైతులకు వర్షాల గతి తారుమారైంది. విత్తనాలు నాటిన పొలాలు ఇప్పుడు తడిచిన ఆశలతోనే నిలిచిపోయాయి. పత్తి మొక్కలు, నారుమడులు, వడ్లు ఎండిపోతుండగా... ఆకాశం వైపు చూసే రైతు కళ్లలో వర్షం కన్నీటిగా మారుతోంది.

### పడని వానలు - ఎండిపోయే ఆశలు

వానాకాలం సీజన్ ప్రారంభమైన దాదాపు 45 రోజులు దాటినా, భారీగా వర్షాలు కురవకపోవడం రైతులకు గట్టినే పెట్టింది. మే నెల రెండో వారంలో కురిసిన వర్షాలతో ఎంతో ఉత్సాహంగా పత్తి, వరి సాగుకు రైతులు నడుం కట్టారు. అయితే ఆ వర్షాల తర్వాత వర్షాలు సాధారణంగా కురవకపోవడంతో విత్తనాలు చిగురించకముందే ఎండిపోయే పరిస్థితి ఏర్పడింది. వెదజల్లుడు పద్దతిలో వేసిన వరిపొలాలు నిస్సారంగా మారాయి. ఇక నారుమడులు వేసిన వారు నీటి కోసం పరితపిస్తున్నారు. బావులు, బోర్లు ఉన్న కొంతమంది రైతులు చేతనైతే చుక్క నీటితో తడులు కట్టుతున్నారు. కానీ పూర్తిగా వర్షాధారంపైనే ఆధారపడి ఉండే రైతులు మాత్రం నిరాశతో ఎదురుచూస్తున్నారు. వారి ఆశలన్నీ ఇప్పుడు ఆకాశం మేఘాలపైనే ఉన్నాయి. ఒక్క వాన పడితే పంటకు ఊపిరి రావచ్చన్న భావనతో ఎదురు చూస్తున్నారు.

### ఖమ్మంలో 21 మండలాల్లో 10కు లోటు వర్షపాతం...

ఖమ్మం జిల్లాలో వర్షపాతం గణాంకాలు ఆందోళన కలిగించేవిగా ఉన్నాయి. సాధారణంగా 239.8 మిల్లీమీటర్ల వర్షం కురవాల్సిన ఈ కాలంలో ఇప్పటి వరకు కేవలం 194 మిల్లీమీటర్ల వర్షం మాత్రమే నమోదైంది. ఇది 19 శాతం తక్కువగా ఉంటుంది. మొత్తం 21 మండలాలకుగాను 10 మండలాల్లో లోటు వర్షపాతం నమోదు కావడం తీవ్రంగా తలవంచే పరిస్థితి. ముఖ్యంగా చింతకానిలో 48 శాతం, కూసుమంచిలో 45 శాతం, ఎర్రుపాలెంలో 34 శాతం తక్కువగా వర్షాలు పడినట్లు అధికారులు గుర్తించారు.

ఇలాంటి వర్షాల రాహిత్యంతో ఆయకట్టలేమి ప్రాంతాల్లో పంటలు నీరులేక నిస్త్రమించాయి. ఇక ఆయకట్ట ఉన్న ప్రాంతాల్లో కూడా వర్షాభావంతో సాగు పనులు మందకొడిగా సాగుతున్నాయి.

### కొత్తగూడెం జిల్లాలో మిశ్రమ పరిస్థితి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పరిస్థితి కొంత భిన్నంగా ఉంది. సీజనల్ యావరేజ్ వర్షపాతం 303 మిల్లీమీటర్లు కాగా, ఇప్పటి వరకు 270 మిల్లీమీటర్ల వర్షం నమోదైంది. ఇది సగటున 11 శాతం తక్కువ. జిల్లాలోని 23 మండలాల్లో 11 మండలాల్లో లోటు వర్షపాతం నమోదవగా, 8 మండలాల్లో సాధారణ స్థాయిలో వర్షాలు కురిశాయి. నాలుగు మండలాల్లో సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదు కావడం కొంత ఊరట. అయితే పినపాక, కరకగూడెం, దుమ్ముగూడెం, మణుగూరు మండలాల్లో 35% పైగా లోటు వర్షపాతం నమోదు కావడం రైతులకు భయం కలిగిస్తోంది.

### ప్రభుత్వ చర్యలు.. తాత్కాలిక ఊరట

రైతుల విన్నపాలపై ప్రభుత్వం స్పందిస్తూ సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి నీటిని విడుదల చేసింది. అలాగే పాలేరు రిజర్వాయర్ నుంచి సాగర్ నీటిని కూడా విడుదల చేసింది. ఈ నీటి ప్రభావం నాలుగైదు రోజుల్లో ఆయకట్ట మండలాల్లోని పంటలపైన కనిపించే అవకాశం ఉంది. అయితే ఆయకట్ట లేని మండలాల్లో మాత్రం పూర్తిగా వానలపైనే ఆధారపడి ఉండటం వల్ల పరిస్థితి మెరుగవ్వాలంటే మేఘాలు మెరిపించాల్సిందే. ప్రభుత్వం నుంచి వచ్చే తాత్కాలిక నీటితో కొంత ఊరట కలిగినప్పటికీ, దీర్ఘకాలికంగా వ్యవసాయానికి నిలకడగా నీటిని అందించాల్సిన అవసరం ఉందని రైతులు అభిప్రాయపడుతున్నారు. రాబోయే రోజుల్లో వానలు కురవకపోతే, ఈ ఖరీఫ్ సీజన్ పూర్తిగా చెడిపోయే అవకాశముందని వ్యవసాయ శాఖ వర్గాలు హెచ్చరిస్తున్నాయి.

### వర్షాధార సాగుకు భరోసా అవసరం

ప్రస్తుత పరిస్థితి వ్యవసాయంపై తీవ్ర ప్రభావం చూపనుంది. రైతులు పెట్టుబడులు పెట్టి విత్తనాలు వేసినా, వర్షాలు కురవకపోవడం వల్ల వారి ఆశలు తాకట్టు పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. సాగుపై పూర్తి స్థాయిలో ఆధారపడే కుటుంబాలు అప్పుల బారిన పడే అవకాశం అధికం. ఈ తరుణంలో ప్రభుత్వం వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖల సమన్వయంతో మేఘాలపై ఆధారపడే రైతులకు మద్దతుగా బోర్లు, మినీ ఎల్ఐ స్కీములు, ఎర్ర బస్సులు ద్వారా నీటి సరఫరా వంటి చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. వానాకాలం ఇలా సాగిపోతే రైతు కోసం దీపావళి కన్నా ప్రమాదకరంగా మారుతుంది. ఒక్క వాన చాలు అని ఆశగా చూసే రైతు ముఖంలో చిరునవ్వు కనబడాలంటే, పంట పొలాల్లో వడల పచ్చదనం కనిపించాలంటే... కనీసం మిగిలిన రోజులైనా మేఘాల తాకిడితో భూమికి జీవం చేకూరాలి. వర్షం కురిస్తేనే అన్నదాత ఆశలు చిగురిస్తాయి. లేకపోతే ఖరీఫ్ చరిత్రలో మరో మరణఘంటికల ముద్రపడే ప్రమాదం ఉందని వ్యవసాయ నిపుణులు హెచ్చరిస్తున్నారు. రైతుల ఆశల్ని వర్షం తడపాలి. లేకపోతే... మళ్లీ ఎప్పుడో ఒకసారి వానాకాలం వేరేలా గుర్తుండిపోతుంది.

# రిజర్వేషన్ ఖరారు దిశగా..



**ఖమ్మం, మహా:** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడైనా జరగబోతున్నాయన్న రాజకీయ ఉత్కంఠ మధ్య ప్రభుత్వం కీలక నిర్ణయాలకు శ్రీకారం చుడుతోంది. ముఖ్యంగా బీసీ వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు సిద్ధమవుతోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా బీసీలకు పెద్దపీట వేసేలా కాంగ్రెస్ ప్రభుత్వం ముందడుగు వేస్తోంది. ఇప్పటికే ఎన్నికల నిర్వహణకు అడ్డుగానే ఉన్న రిజర్వేషన్ల ప్రక్రియపై స్పష్టత రావడంతో స్థానిక సంస్థల సమరానికి రంగం సిద్ధమవుతోంది. పాత రిజర్వేషన్లను పూర్తిగా రద్దు చేసి కొత్త జనాభా ఆధారిత గణాంకాల ప్రకారం రిజర్వేషన్లను ఖరారు చేయనున్న నేపథ్యంలో గ్రామస్థాయి రాజకీయ నేతలు, ఆశావహులు ఉత్కంఠతో ఎదురు చూస్తున్నారు. నియోజకవర్గాల వారీగా సామాజిక న్యాయాన్ని ప్రతిఫలించేలా రిజర్వేషన్లు అమలు చేయనున్న ఈ ప్రక్రియ సమగ్రతకే మారుపేరు కావాలని ఆశాజనక వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ముున్ముందు జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం అవసరమైన సన్నాహాలు ప్రారంభించింది. గతంలో ఎన్నడూ లేని విధంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయడం రాజకీయ వర్గాల్లో భారీ చర్చకు దారి తీసింది. ఇప్పటికే ఈ విషయంపై ఆర్డినెన్స్ తీసుకొచ్చే ప్రక్రియకు రూపురేఖలు సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఈ నెలాఖరులోగా రిజర్వేషన్ల ఖరారుకు అవకాశం ఉందని అధికార వర్గాలు తెలిపాయి. ఇందులో భాగంగా గ్రామ పంచాయతీలు, ఎంపీటీసీ స్థానాలకు మండలాన్ని యూనిట్‌గా తీసుకుని రిజర్వేషన్లు అమలు చేయనున్నారు. ఎంపీపీ, జెడ్పీటీసీ స్థానాలకు జిల్లానే యూనిట్‌గా తీసుకుంటారు. ఇక జెడ్పీ చైర్మన్ స్థానానికి మాత్రం రాష్ట్రాన్ని యూనిట్‌గా తీసుకుని రిజర్వేషన్లు అమలు చేస్తారు. గత ఎన్నికల సమయంలో పంచాయతీలకూ రాష్ట్రాన్ని యూనిట్‌గా తీసుకుని రిజర్వేషన్లు అమలు చేశారు కానీ ఈసారి మండల ప్రాతిపదికన కేటాయించనుండడం విశేషం.

### బీసీల హర్షాతిరేకం - సామాజిక న్యాయానికి ఊపు

బీసీ వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించనున్న నేపథ్యంలో ఈ వర్గాల్లో సర్వత్రా హర్షాతిరేకం వ్యక్తమవుతోంది. ఇప్పటివరకు తక్కువ ప్రాతినిధ్యం ఉన్న బీసీలకు న్యాయం చేయాలన్న సంకల్పంతో తీసుకుంటున్న ఈ చర్యకు పెద్ద ఎత్తున మద్దతు లభిస్తోంది. అంతేకాదు, మహిళలకు అన్ని కేటగిరీల్లో 50 శాతం రిజర్వేషన్ల అమలు కూడా ఖరారవుతున్నందున, సామాజికంగా వెనుకబడినవారికి ఈసారి ఎన్నికల్లో మంచి అవకాశం లభించనుంది.

### పాత రిజర్వేషన్లు రద్దు - కొత్త హంగులు

గత ప్రభుత్వ హయాంలో వరుసగా రెండు పర్యాయాలుగా అమలైన రిజర్వేషన్లను రద్దు చేయాలని ప్రస్తుత ప్రభుత్వం నిర్ణయించింది. ఇది అనేక మండలాల్లో స్థానిక నేతలకు నూతన అవకాశాలను కల్పించనుంది. గతంలో ఏ గ్రామానికి ఏ కులానికి రిజర్వేషన్ ఉండిందో ఇప్పుడు అది మారిపోయే అవకాశం ఉండడంతో, అన్ని వర్గాల అభ్యర్థులు కొత్తగా కసరత్తు ప్రారంభించారు.

### ఖమ్మం, భద్రాద్రి జిల్లాల వివరాలు

ఖమ్మం జిల్లాలో ప్రస్తుతం 20 మండలాలు ఉన్నాయి. వీటిలో 288 ఎంపీటీసీ స్థానాలు, 571 గ్రామపంచాయతీలు ఉన్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 22 మండలాలు ఉండగా, 236 ఎంపీటీసీ స్థానాలు, 471 పంచాయతీలు ఉన్నాయి. ఈ రెండు జిల్లాల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లతోపాటు మహిళలకు 50 శాతం కోటా అమలవుతున్నందున అధిక శాతం స్థానాల్లో కొత్త నేతలకు అవకాశాలు దక్కే వీలుంది.

### రాజకీయ పార్టీలు వేచి చూస్తున్న దశ

రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే అభ్యర్థులు, వివిధ పార్టీల నేతలు రిజర్వేషన్ల ప్రకటన కోసం తహతహలాడుతున్నారు. పార్టీలన్నీ తమ అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను రిజర్వేషన్లపై ఆధారపడి ముందుకు తీసుకెళ్లాలనే ఉద్దేశంతో వేచిచూస్తున్నాయి. దీంతో ఈ నెలాఖరులో రిజర్వేషన్ల ఖరారుతోనే అసలైన ఎన్నికల వేడి ప్రారంభమయ్యే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికలకు ముందు రిజర్వేషన్లపై స్పష్టత రావడం, బీసీలకు 42 శాతం హక్కు కేటాయింపు వంటివి ఈసారి తెలంగాణ గ్రామ రాజకీయాల్లో సమూల మార్పులకు నాంది పలకనున్నాయి. సామాజిక న్యాయం పునాది పై ఎన్నికల ప్రక్రియ సాగుతుందని ఆశిద్దాం.

# ఇందిరా డెయిరీ నిధుల గుట్టురట్టు

**బోనకల్, మహా:** మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన "ఇందిరా డెయిరీ" ప్రాజెక్టు... ఐకేపీ వ్యవస్థ ద్వారా గ్రామీణ ప్రాంత మహిళలకు ఆర్థిక ఉపాధి కల్పించాలన్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కల... కానీ ఆ కలను నిధుల దోపిడీతో కొన్ని గ్రామదీపికలు చెదగొట్టిన ఘటన బోనకల్ మండలాన్ని కుదిపేసింది. బాధితుల న్యాయ కోసం చేసిన ప్రయత్నాలు, అధికారుల నిర్లక్ష్యం, అవినీతి బాధితుల నోటి మాటగా బయటపడుతోంది. రాపల్లి గ్రామంలో మహిళల నుంచి వసూలు చేసిన రూ. 31,500 మాయం కావడం, అయినా అధికారులు స్పందించకపోవడం, సీసీ అధికార నిర్లక్ష్యం ఇప్పుడు మండలవ్యాప్తంగా చర్చనీయాంశమవుతోంది. మహిళల న్యాయ పోరాటానికి ఇది నాంది కావాల్సిందే. బోనకల్ మండలంలోని రాపల్లి గ్రామంలో ఇందిరా డెయిరీ



ప్రాజెక్టు నిధుల దుర్వినియోగం ఘోర రూపం దాల్చింది. మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం చేపట్టిన ఈ ప్రాజెక్టులో గ్రామదీపికలైన బోలెం స్వాతి, మోదుగు కోటేశ్వరి పై డ్వాక్రా మహిళలు తీవ్ర ఆరోపణలు చేశారు. ఒక్కొక్కరినుంచి రూ.2,100 చొప్పున వసూలు చేసిన నిధులను స్వాహా చేశారని ఆరోపిస్తున్నారు. ఈ నిధులను మహిళలు గేదెల రుణాలకు భాగంగా చెల్లించగా, రెండు నెలల తర్వాత ఐకేపీ కార్యాలయానికి వెళ్లి తమ చెల్లింపులు తెలియజేయగా, సీసీ శ్రీనివాసరావు "మీ పేర్లకు ఏ డబ్బులు రాలేదు" అంటూ చేతులెత్తేశారు. దీంతో మహిళలు ఆరు నెలలుగా ఐకేపీ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా, అధికారుల నుంచి స్పందన లేకపోవడం తీవ్ర ఆవేదన కలిగిస్తోంది. బాధితులు తోట రేణుక, గంగదేవుల రాధ, దుద్దుకూరి ఉదయశ్రీ, బోలెం శ్రావణి, తదితరులు తమ వాదనను బలంగా వినిపించారు. "సీసీ ముందుగా గ్రామదీపికలకు డబ్బులు ఇవ్వమన్నారు. అలాగే చేశాం. ఇప్పుడు మాత్రం చెల్లించలేదని అంటున్నారు" అని తేల్చిచెప్పారు. "ఇదంతా కుట్రే అనిపిస్తోంది. డబ్బులు మాయం అయినా అధికారులకెంతలూ పట్టించుకోవడం లేదు. ఎవరి చేతుల్లోకి నిధులు పోయాయో తేల్చాల్సిందే" అని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

# కారేపల్లి మండల ఇంచార్జీ ఎంపీడీవోగా మల్లె రవీంద్రప్రసాద్



**కారేపల్లి, మహా :** కారేపల్లి ఎంపీడీవో జీ.సురేందర్ భూపాలపల్లి జిల్లాకు బదిలీ కావటంతో ఎంపీవో మల్లెల రవీంద్ర ప్రసాద్ కు ఇంచార్జ్ ఎంపీడీవో గా అదనపు బాధ్యతలు అప్పగించారు. నూతన ఎంపీడీవో గా వచ్చేంతవరకు రవీంద్ర ప్రసాద్ ఇంచార్జి ఎంపీడీవో గా బాధ్యతలు నిర్వహిస్తారు. దీనికి సంబంధించి ఎంపీడీవో కార్యాలయానికి ఉత్తర్వులు అందాయి. ఎంపీడీవో గా అదనపు బాధ్యతలు స్వీకరించిన ఎంపీవో రవీంద్ర ప్రసాద్ ను సహచర కార్యాలయ సిబ్బంది, కార్యదర్శులు అభినందించారు. ఈసందర్బంగా బదిలీపై వెళ్తున్న ఎంపీడీవో జీ.సురేందర్‌ను సన్మానించారు.

# మంత్రి పొంగులేటిపై అవాకులు, చవాకులు పేలితే ఊరుకోం..



**తల్లాడ, జులై, 16, (మహా ):** రాష్ట్రంలోనే జనాధారణ పొందిన జననేత, ఆపద్బాంధవుడు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై అవాకులు, చవాకులు పేరుతో చూస్తూ ఊరుకోమని, నాలుక కోస్తామని కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల నాయకులు తుమ్మలపల్లి రమేష్ హెచ్చరించారు. మంత్రి పొంగు లేటిపై జగదీశ్ రెడ్డి వ్యాఖ్యలను ఖండిస్తూ బుధవారం రమేష్ మాట్లాడుతూ తప్పుడు మాటలు మాట్లాడితే సహించేది లేదని అన్నారు. గతంలో పొంగులేటిపై మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇలాగే మాట్లాడి అధికారాన్ని కోల్పోయి ఫామ్ హౌజులో ఉంటున్నాడని గుర్తు చేశారు. పదేళ్లపాటు అధికారంలో ఉండి బీఆర్ఎస్ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించారని అన్నారు. మరోసారి తప్పుడు కూతలు కోస్తే రాజకీయంగా కనుమరుగైపోతావని జగదీశ్ రెడ్డిని ఘాటుగా హెచ్చరించారు.

# సిరిపురం మేజర్‌కు నీరు వెంటనే విడుదల చేయాలి

**తల్లాడ, జులై, 16, (మహా):** తల్లాడ స్థానిక దొడ్డ కృష్ణయ్య భవన్లో రైతు సంఘం తల్లాడ మండల కమిటీ సమావేశం అయినాల రామలింగేశ్వరరావు, అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ రైతు



సంఘం తల్లాడ మండల కార్యదర్శి నల్లమోతు మోహన్ రావు మాట్లాడుతూ, మండలంలో ఇటీవల కురిసిన వర్షాలకు ఖరీఫ్ సాగుకు సిద్ధమైన రైతులు వరి నారుమళ్ళు సిద్ధం చేసుకుని నారుపోసుకున్నారు వాతావరణ పరిస్థితుల ప్రభావంతో వర్షాభావం ఏర్పడి నారుమళ్లు ఎండిపోతున్నాయి సీతారామ ప్రాజెక్టు నీళ్ళు ఏన్కూరు, వరకు వస్తున్నాయి కానీ పక్కనే ఉన్న సిరిపురం మేజర్ కు నీళ్లు అందించే దాంట్లో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు వెంటనే సిరిపురం మేజర్ కు,నీళ్లు విడుదల చేసి నారుమళ్ళకు ప్రాణం పోయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఆన్లైన్ రుణమంటూ బురిడి

**నేలకొండపల్లి, జులై 16 మహా:** ఆన్లైన్ మోసాల పట్ల అప్రమతంగా ఉండాలని పోలీసులు హెచ్చరికలు జారీ చేస్తున్న చాలా మంది యువత పట్టించుకోకుండా వారి ఉచ్చులో పడి మోసపోతున్నారు... వివరాలు ఇలా ఉన్నాయి... సోషల్ మీడియా లో తక్కువ వడ్డీకి ఆన్లైన్ రుణాలు ఇస్తామంటూ... ప్రకటనలు గుప్పిస్తున్నారు. దీంతో చాలా మంది అవసరాల కోసం వారి యాఫ్ లోకి వెళ్లి రుణం కోసం దరఖాస్తు చేస్తారు.. అదే తరహాలో నేలకొండపల్లి కి చెందిన ఓ యువకుడు బుధవారం ఓ యాఫ్ ప్రకటన చూసి వారిని అనుసరించాడు. అంతే మీకు రూ.2 లక్షల రుణం వస్తుందని చెప్పటంతో సదరు యువకుడు సంతోషపడ్డాడు. ముందుగా డాక్యూమెంట్స్ చార్జీల కింద రూ.4,500 చెల్లించాలని చెప్పటంతో అవి చెల్లించాడు...అంతే తరువాత మీకు రుణం మంజూరైందని చెప్పారు. కానీ రూ.9,500 జీఎస్టీ –చెల్లించాలని చెప్పారు. ముందుగా ఈ విషయం చెప్పలేదని వారిని నిలదీశాడు. ఈ క్రమంలో బాధితుడు నిర్వహాకులతో వాదనకు దిగాడు. అంతే యాఫ్ నిర్వహకులు మోసం చేశారని గ్రహించాడు.

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



**టేకులపల్లి - మహా :** టేకులపల్లి మండలం ముత్యాలంపాడు ఎక్స్ రోడ్ రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ 43 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసిన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదింటి పెళ్లి చేసిన తల్లిదండ్రులకు చెక్కులు పంపిణీ చేసి భరోసా అందిస్తుంది దీనివలన చాలామంది ఎంతో కొంత ఆసరా అవుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో టేకులపల్లి ఎమ్మార్వో వీరభద్రం ఎంపీడీవో మల్లీశ్వరి కాంగ్రెస్ నాయకుడు కోరం సురేందర్ పిఎసిఎస్ చైర్మన్ లక్కినేని సురేందర్ రావు ఆత్మ కమిటీ చైర్మన్ బోడా మంగీలాల్ నాయక్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సెలూన్ షాప్ ప్రారంభం



**టేకులపల్లి - మహా :** టేకులపల్లి మండల కేంద్రం బోడు ఎక్స్ రోడ్డు నూతన హంగులతో ఏర్పాటు చేసిన సంతోష్ హెయిర్ స్టైల్స్ సెలూన్ షాప్ ప్రారంభోత్సవానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్ ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో టేకులపల్లి మాజీ సర్పంచ్ బోడా సరితా,కాంగ్రెస్ పార్టీ నాయకులు రావూరి సతీష్,భూక్యా చందర్ సింగ్ రాథోడ్,భూక్యా సర్దార్, సాదిక్, మణి,సంపత్,తదితరులు పాల్గొన్నారు.

# జగదీష్ రెడ్డి.. ఖబర్దార్.. నోరు అదుపులో ఉంచుకో



**కూసుమంచి, జులై 16, మహా:** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పై సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. బుధవారం కూసుమంచి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో మద్దులపల్లి మార్కెట్ కమిటీ అధ్యక్షుడు బైరు హరినాథ్ బాబు, మాజీ జడ్పీటీసీ బెల్లం శ్రీనివాస్, కార్యాలయ ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిపి కొప్పుల అశోక్ తీవ్రంగా ఖండించారు. జగదీష్ రెడ్డి తక్షణమే మంత్రికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పొంగులేటి అంటేనే ప్రజల మనిషి అని, మచ్చలేని నాయకుడు అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి, నాయకులు అరవింద్ రెడ్డి, బజ్జూరి వెంకటరెడ్డి, మామిడి వెంకన్న,బండి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# నలుగురుపై కేసు నమోదు

**చింతకాని, మహా:** చింతకానిమండల పరిధిలో నేరడ గ్రామానికి చెందిన పెరిక వెంకటేశ్వర్లు, తండ్రి మదర్, పెరిక.చిన్న గోవిందరావు తండ్రి ముత్తయ్య, పెరిక వెంకటి తండ్రి నాగయ్య, పెరిక. వెంకయ్య తండ్రి మదర్. అనే దళితులకు సంబంధించిన 4 ఎకరాల మెట్ట వ్యవసాయ భూమిలో పెన్సింగ్ రాళ్లు దౌర్జన్యంగా విరగొట్టినందుకు. నేరడ గ్రామానికి చెందిన ఆలస్యం శంకర్రావు, ఆలస్యం బాబు, ఆలస్యం చైతన్య, ఆలస్యం లక్ష్మి. అనే నలుగురు వ్యక్తులపై సెక్షన్(ఎస్): 329(3),324(4), ఆర్/డబల్యు 3(5) బిఎన్ఎస్, క్రింద కేసు నమోదు చేసినట్లు చింతకాని ఎస్సై షేక్ నాగుల్ మీరా తెలిపారు.

# తరుణ్ కుటుంబానికి 4.50 లక్షల చెక్కు

**భద్రాద్రి కొత్తగూడెం, జూలై 16 (మహా):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలపరిధిలోని చింతలతండా గ్రామ పంచాయతీ మల్టీపర్పస్ వర్కర్ గా పనిచేస్తున్న భానోతు తరుణ్ ప్రమాదవశాత్తు గత ఎనిమిది నెలల క్రితం విద్యుత్ షాక్ తో మరణించాడు. మరణించిన తరుణ్ సతీమణి అనూషకు బుధవారం జూలూరుపాడు మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయంలో ఆ శాఖ ఎడిఇ రవికుమార్ 4 లక్షల 50 వేల రూపాయలు విలువ గల చెక్కును అందించారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే

# లక్ష్యంగా పని చేయాలి



**ఖమ్మం, మహా:** విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా అధికారులు పని చేయాలని తెలంగాణ విద్యా కమీషన్ చైర్మన్ ఆకునూరి మురళీ అన్నారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో తెలంగాణ విద్యా కమీషన్ చైర్మన్ ఆకునూరి మురళీ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ లతో కలిసి బుధవారం సంబంధిత అధికారులతో మధిర నియోజకవర్గంలో పైలెట్ ప్రాజెక్టు క్రింద 11 ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా తెలంగాణ విద్యా కమీషన్ చైర్మన్ ఆకునూరి మురళీ మాట్లాడుతూ, పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా మనమంతా ధృడచిత్తంతో పని చేయాలన్నారు. తెలంగాణ విద్యా కమీషన్ తరపున ప్రభుత్వానికి అంతర్జాతీయ స్థాయిలో ప్రతి మండలంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ప్రవేశ పెట్టాలని సిఫార్సు చేశామని అన్నారు. మధిర నియోజకవర్గం పరిధిలో ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శవంతంగా అభివృద్ధి చేయాలని అన్నారు. ప్రతి పాఠశాలలో టీచింగ్ సరిగ్గా జరిగేలా, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణం సృష్టించాలని అన్నారు. ఈ దిశలో 11 ప్రభుత్వ పాఠశాలలను గుర్తించినట్లు, అందులో 2 పాఠశాలలను క్యాటగిరి ఒకటి క్రింద, 9 పాఠశాలలను క్యాటగిరి రెండుగా విభజించాలని అన్నారు. క్యాటగిరి 1 లోని రెండు పాఠశాలలను ఎంపిక చేసి, వాటిలో 1000 నుంచి 1200 మంది విద్యార్థులకు సరిపడా తరగతి గదులు, లైబ్రరీ, ల్యాబ్స్, స్పోర్ట్స్, కిచెన్, డైనింగ్ హాల్, కాంపౌండ్ వాల్ వంటి వివిధ సౌకర్యాలు పూర్తి స్థాయిలో అందించాలని అన్నారు. క్యాటగిరి 2 లోని 9 ప్రభుత్వ పాఠశాలల్లో కోటి నుంచి 2 కోట్లు ఖర్చు చేసి అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. క్యాటగిరి 1 లో సిరిపురం, జమలాపురం పాఠశాలలను ఎంపిక చేస్తున్నట్లు, వీటిని పూర్తిస్థాయిలో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ గా అభివృద్ధి చేయాలని విద్యా కమిషన్ చైర్మన్ తెలిపారు. క్యాటగిరి 1 లోని 2 పాఠశాలల్లో 25 నుంచి 30 తరగతి గదులు ఉండేలా చర్యలు తీసుకోవాలని, కార్పోరేట్ స్థాయిలో తరగతి గదులను డిజైన్ చేయాలని, గ్రీన్ బోర్డు, డ్యూయల్ డెస్క్, ఫ్యాన్, లైట్లు ఏర్పాటు చేయాలని, తరగతి గదిలో వెంటిలేషన్ ఉండాలని, విద్యుత్ వైరింగ్ పక్కాగా జరగాలని అన్నారు. పాఠశాలలో పిల్లలు క్లాస్ రూమ్ వెళ్ళే వాక్ వే కలర్ ఫుల్ గా, ఆకర్షణీయంగా ఉండాలని అన్నారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ లో గ్రంథాలయం, ల్యాబ్స్, స్పోర్ట్స్ సౌకర్యాలు కామన్ గా నిర్మించాలని తెలిపారు. పాఠశాలలో కాంపౌండ్ వాల్ తప్పనిసరిగా వుండాన్నారు. పాఠశాల అభివృద్ధి పనుల ప్రతిపాదనలు వేసే సమయంలో ఇంజనీరింగ్ అధికారులు జాగ్రత్తగా ఉండాలని, మార్కెట్ రేటుకు అనుగుణంగా ప్రతిపాదనలు సిద్దం చేయాలని అన్నారు. స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ద్వారా అభివృద్ధి పనులు చేయాలని అన్నారు. ఈ కమిటీలో విద్యార్థుల తల్లిదండ్రులు మాత్రమే 30 మంది సభ్యులు ఉండాలని, వీరిలో 50 శాతం తప్పనిసరిగా మహిళలు ఉండాలని అన్నారు. పాఠశాల అభివృద్ధి పనులను స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఆమోదించాలని, చెక్కుల ద్వారానే చెల్లింపులు జరిగేలా చూడాలని అన్నారు. పాఠశాలలోని ఒక్కో విద్యార్థి నుంచి నామినల్ గా వేయి రూపాయల ఫీజు వసూలు చేసి స్కూల్ కార్పస్ ఫండ్ సృష్టించాలని, భవిష్యత్తులో ఎటువంటి మరమ్మత్తు పనులు, పాఠశాల నిర్వహణ కోసం ఆ నిధులు వినియోగించాలని అన్నారు. పీఎం శ్రీ, సమగ్ర శిక్ష అభియాన్, ఉపాధి హామీ నిధులను పాఠశాల అభివృద్ధి కోసం వినియోగించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. సమీక్షలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, డిప్యూటీ సీఎం ఆదేశాల మేరకు మధిర నియోజకవర్గం పరిధిలో ఉన్న 5 మండలాల్లో ఎంపిక చేసిన 11 ప్రభుత్వ పాఠశాలలను పైలెట్ ప్రాజెక్టు క్రింద సంపూర్ణంగా అభివృద్ధి చేయాలని అన్నారు. దీనిని ప్రత్యేక శ్రద్దతో అమలు చేయాలని అన్నారు.

# సిపిఐతో నా అనుబంధం కొనసాగుతుంది




**ఖమ్మం , మహా:** 30 ఏళ్లుగా సిపిఐతో తనకు అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్నాయని, తాను ఎక్కడ ఉన్నా సిపిఐతో తన అనుబంధం కొనసాగుతుందని వైరా శాసన సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ తెలిపారు. అభివృద్ధి, -సంక్షేమ కార్యక్రమాల్లో సిపిఐకి తగు ప్రాధాన్యత కల్పిస్తానని ఆయన స్పష్టం చేశారు. బుధవారం వైరా శాసన -సభ్యులు రాందాస్ నాయక్ కాంగ్రెస్ నాయకులతో కలిసి ఖమ్మం గిరిప్రసాద్ భవన్ సిపిఐ కార్యాలయంకు చేరుకుని సిపిఐ, కాంగ్రెస్ వైరా నియోజక వర్గ నేతల సంయుక్త సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా యర్రాబాబు -అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాందాస్ నాయక్ మాట్లాడుతూ 30 ఏళ్లుగా కొత్తగూడెం, వైరా (సుజాత నగర్) నియోజక వర్గాల్లో ఏ ఎన్నికలైనా సిపిఐతో కలిసి పని చేస్తున్నానని ఆయన తెలిపారు. వైరా నియోజక వర్గంలో 2023 ఎన్నికల సందర్భంగా సిపిఐ నేతలు అందించిన సహకారం మరువలేనిదని, ఎన్నటికి మరిచిపోనని రాందాస్ నాయక్ తెలిపారు. మతోన్మాద రాజకీయాలు దేశాన్ని కుదిపేస్తున్న సమయంలో కాంగ్రెస్ వామపక్షాలు, ఇతర లౌకిక శక్తులు మరింతగా కలిసి పనిచేయాల్సిన అవసరం పెరుగుతుందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైరా -నియోజక వర్గంలో సిపిఐ, కాంగ్రెస్ పార్టీలు కలిసి పోటీ చేస్తాయని ఆయన స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో ఉన్న చిన్న చిన్న పొరపచ్చాలను సరిదిద్దుకుని ముందుకు సాగుతామన్నారు. సంక్షేమ కార్యక్రమాల్లోనూ సిపిఐ నాయకులు తనను నేరుగా సంప్రదించవచ్చునని భవిష్యత్తులో మరింత సమన్వయంతో ముందుకు సాగుదామని -రాందాస్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు రాందాస్ నాయక్ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా, కాంగ్రెస్ నాయకులు వడ్డే నారాయణరావు, సూరంపల్లి రామారావు, సిపిఐ నాయకులు అజ్మీర రామ్మూర్తి, రావి శివరామకృష్ణ, జాగర్లమూడి రంజిత్ కుమార్, -రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్, వైరా నియోజక వర్గ పరిధిలోని సిపిఐ మండల కార్యదర్శులు, జిల్లా కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు

# ప్లాంటేషన్ పోడులో ఘర్షణ



**కారేపల్లి, మహా :** కారేపల్లి మండలం మాణిక్యారరాఎర్రబోడు ఊటవాగు సమీపంలోని ప్లాంటేషన్ పోడు లో పోడుదారులు, ఫారెస్టు అధికారుల మధ్య బుధవారం ఘర్షణ జరిగింది. పోడులో పోడుదారులు వేసుకున్న గుడిసెలను తొలగించే క్రమం ఇరువర్గాల మధ్య తోపులాట, నెట్టుకోవటం చోటుచేసుకుంది. మహిళలను చూడకుండా ఫారెస్టు అధికారులు మహిళ పోడుదారులపై దాడికి దిగారు. అదే స్థాయిలో పోడుదారులు ప్రతిఘటించారు. ఐదేండ్లుగా ప్లాంటేషన్ పోడు సమస్య ఫారెస్టు అధికారుల నాన్చుదోరణితో జఠిలం అయింది. ప్రత్యామ్నాయ పోడు చూపుతామని 2020లో ప్లాంటేషన్ కోసం 50 హెక్టార్ల పోడును 60 మంది పోడుదారుల నుండి సేకరించారు. పోడు నిర్వాసితులకు ప్రత్యామ్నాయం చూపకుండా దాటవేత ధోరణి అవలంభిస్తుండటంతో మూడేండ్లుగా ప్లాంటేషన్ పోడులో ఉద్రిక్తత పరిస్థితిలు నెలకొంటున్నాయి. ఈ ఏడాది సైతం పోడుదారులు పోడులో విత్తనాలు వేసి అక్కడే గుడెసెలు వేసుకోని ఉంటున్నారు. దీనిపై ఎఫ్‌డీవో సైతం ఆప్రాంతాన్ని సందర్శించి ఐదు రోజులలో దానిపై నిర్ణయం తీసుకుంటాని తెల్పారు. అయినా ఎటువంటి చర్యలు లేక పోవటంతో పోడుదారులు ప్లాంటేషన్ పోడు సాగుకు ఉపక్రమించారు. పారెస్టు అధికారులు పోడుదారులను, ప్రజాసంఘాల నాయకులను ఎఫ్‌డీవో చర్చలకు పిలిచారు. చర్చలకు ప్రజాసంఘాల నాయకుల్కెన కే.నరేంద్ర, వజ్జా రామారావు, మాలోత్ శోభన్‌నాయక్ లు పోడు వద్దకు వచ్చారు. పోడుదారులతో చర్చలు చేయకుండానే ఎఫ్ఆర్వో వెంకట్ నాయక్, ఎఫ్ఎస్వో లు చక్రవర్తి, వీరభద్రం ఆధ్వర్యంలో ఫారెస్టు అధికారులు ప్లాంటేషన్‌కు చేరుకోని అక్కడి ఉన్న గుడిసెను తీసివేయాలని డిమాండ్ చేయటంతో పాటు దానిని పీకటంతోపాటు అరక వస్తువులను ధ్వంసంకు ప్రయత్నించటంతో మహిళా పోడుదారులు అడ్డుకున్నారు. దీంతో వారి మధ్య మాటామాట పెరిగింది. మల్లమ్మ అనే మహిళలను ఫారెస్టు అధికారులు నెట్టివేయటంతో ఘర్షణ జరిగింది. మహిళలని చూడకుండా మగ ఫారెస్టు అధికారులు దౌర్జన్యం చేశారు. అదే స్థాయిలో పోడుదారులు ఎదురించి నిలిచారు. ప్రజాసంఘాల నాయకులు కే.నరేంద్ర, వజ్జా రామారావు, మాలోత్ శోభన్ లు ఘర్షణను నివారించే ప్రయత్నం చేసినా ఫారెస్టు అధికారులు మొండిగా వ్యవహరించి మహిళలపై దౌర్జ్యంకు దిగారు. పోడులో ఘర్షణ విషయం తెలుసుకున్న కారేపల్లి ఎస్సై బీ.గోపి సంఘట స్థలానికి చేరుకున్నారు. ఇరువర్గాలను సముదాయించారు. విషయాన్ని ఫారెస్టు డివిజన్ అధికారి దృష్టికి తీసుకెళ్ళారు. సమస్య పరిష్కారంకు రెండు రోజుల గడువు కోరారు. అప్పటి వరకు ఇరు వర్గాలు ఆ ప్రాంతంలో ఎలాంటి పనులు చేపట్టవద్దని ఎస్సై గోపి సూచించారు. దీంతో ఇరువర్గాలు అక్కడి నుండి వెళ్ళిపోయారు. దీనిపై ఇరువర్గాలు కారేపల్లి పోలీసులకు పిర్యాదులు చేసుకున్నారు.

## పి.హెచ్.సీలకు 100% టార్గెట్ లక్ష్యం




**ఖమ్మం, మహా:** పి.హెచ్.సీల పనితీరు ఇకపై 'పూర్తిస్థాయిలో' ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. బి. కళావతి బాయి అధికారులకు తేల్చిచెప్పారు. ఖమ్మం డివిజన్‌కు చెందిన పలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించిన అత్యవసర సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ సమావేశాన్ని డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ డా. చందు నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా స్థాయి ఆరోగ్య కార్యక్రమాల సమీక్ష జరిగింది. ప్రభుత్వ లక్ష్యాల మేరకు జిల్లా పి.హెచ్.సీల పనితీరును పరిశీలించిన డా. కళావతి బాయి, కొన్ని కేంద్రాలు మినహా మిగిలినవి ప్రస్తుతానికి నిరుత్సాహకర స్థాయిలో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డా. చందు నాయక్, ప్రోగ్రాం ఆఫీసర్ డా. రామారావు, డెమో సుబ్రహ్మణ్యం, స్థాటిస్టికల్ ఆఫీసర్ నవీన్, ఎన్.హెచ్.ఎం. డి.పి.ఓ. దుర్గ, నాగరాజు, రవితేజ, కృష్ణ మోహన్ తదితరులు పాల్గొన్నారు. సమావేశం చివర్లో జిల్లాలోని మెడికల్ ఆఫీసర్లందరికీ అవసరమైన మార్గదర్శకాలు, సూచనలు అందజేయడమైంది.

## నిజాయితీతో ప్రజలకు సేవలందించి ఉన్నత స్థాయికి ఎదగాలి: కలెక్టర్




లిఖమ్మం ఐ.టి. హబ్ లో నిర్వహిస్తున్న ఇందిరా మహిళా శక్తి డిజిటల్ ఇండియా మోడల్ సి.ఎస్.సి. శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్.

**ఖమ్మం,మహా:** నిజాయితీతో ప్రజలకు సేవలందించి ఉన్నత స్థాయికి ఎదగాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సిఎస్సి శిక్షణ పొందుతున్న ఎస్.హెచ్.జి. మహిళలకు సూచించారు. ఖమ్మం ఐ.టి. హబ్ లో నిర్వహిస్తున్న ఇందిరా మహిళా శక్తి డిజిటల్ ఇండియా మోడల్ సి.ఎస్.సి. శిక్షణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి బుధవారం సందర్శించారు.

## నేడు ఇందిరా మహిళా శక్తి సంబరాలు

**కూసుమంచి, జులై 16, మహా:** తెలంగాణ ప్రభుత్వం మహిళల కోసం ప్రవేశపెట్టిన ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో స్వయం సహాయక సంఘాల మహిళలకు రూ.6,56,90,0097 కు సంబంధించిన చెక్కులను పంపిణి చేస్తున్నట్లు కూసుమంచి ఏపీఎం తిరుమలరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు. ఆయన చేతుల మీదగా మహిళలకు చెక్కులను పంపిణీ చేయనున్నారు. నియోజకవర్గం వ్యాప్తంగా నాలుగు మండలాలకు చెందిన మహిళలకు వడ్డీ రాయితీ కిందా రూ.5.62కోట్లు, లోన్ బీమా కిందా రూ.44.90లక్షలు, ప్రమాద బీమా కిందా రూ.5లక్షల చొప్పున చెక్కులు పంపిణీ చేయనున్నారు. పాలేరు నియోజకవర్గ వ్యాప్తంగా 4505మంది సమాఖ్య సభ్యులకు రూ.5.62కోట్లకు చెందిన వడ్డి లేని రుణాలను తెలంగాణ ప్రభుత్వం అందిస్తోంది. అందులో కూసుమంచి మండలంలో 969 మంది సభ్యులకు రూ.1.25 కోట్లు, తిరుమలాయపాలెం మండలంలో 1046 మంది సభ్యులకు గాను రూ.1.13కోట్లు, ఖమ్మం రూరల్ మండలంలో 1444మందికి రూ.1.81 కోట్లు, నేలకొండపల్లి మండలంలో 1040 మంది మహిళలకు రూ.1.43 కోట్లు వడ్డి లేని రుణాలు మంత్రి పొంగులేటి పంపిణి చేయనున్నారు. లోన్ బీమాకు సంబంధించి నియోజకవర్గంలో మొత్తం 56 మంది మహిళలకు రూ.44.90 లక్షలకు సంబంధించిన చెక్కులను పంపిణి చేయనున్నారు. అందులో కూసుమంచి మండలంలో 12మందికి రూ.8.22లక్షలు, తిరుమలాయపాలెంలో 12మందికి గాను రూ.8.08లక్షలు, ఖమ్మం రూరల్ మండలంలో 19మందికి రూ.17.70లక్షలు, నేలకొండపల్లి మండలంలో 13మందికి రూ.10.87 లక్షలు చొప్పున చెక్కులను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పంపిణి చేయనున్నారు. అలాగే 5మందికి ప్రమాద బీమా చెక్కులను పంపిణీ చేయనున్నారు.



### తిమ్మంపేట ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించిన

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**దమ్మపేట /ములకలపల్లి ,జూలై 16 మహా :** అశ్వారావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలం తిమ్మంపేట గ్రామంలో పూర్తైన తిమ్మంపేట ఎత్తిపోతల పథకాన్ని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార ,పౌర సంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం ప్రారంభించారు .ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు ,టిపిసిసి జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు , స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఈ ఎత్తిపోతల పథకం ద్వారా తిమ్మంపేటతో పాటు పరిసర గ్రామాలలో వందలాది ఎకరాలు సాగులోకి రానున్నట్టు తెలిపారు. పంటభూములకు నిరంతరాయంగా సాగునీరు అందనుండగా వర్షాధారంగా సాగుచేస్తున్న రైతులకు తిమ్మంపేట ఎత్తిపోతల పథకం అందుబాటులో కి రావడంతో రైతులకు ఉపశమనం కానుందని మంత్రి పొంగులేటి తెలిపారు. రెండు పంటలకు పుష్కలంగా నీరందటం వల్ల ఆర్థికంగా రైతులు అభివృద్ధి చెందుతారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ తిమ్మంపేట ఎత్తిపోతల పథకం అనేది ఈ ప్రాంత రైతుల కల అని ఇది సాకారం కావడం నియోజకవర్గానికి గర్వకారణమన్నారు .సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో ఉమ్మడి ఖమ్మం జిల్లా మంత్రుల కృషితో నిధులు మంజూరు చేయడంతో తిమ్మంపేట ఎత్తిపోతల పథకం సాధ్యమయ్యిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

**బోనకల్ మహా. జూలై.16 :** మల్లు భట్టి విక్రమార్క సిఫారసు మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద గోవిందపురం గ్రామానికి చెందిన లబ్ధిదారులకుమంజూరైన చెక్కులను కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఉమ్మినేని బాబు ఉపాధ్యక్షులు ధర్మపురి పుల్లయ్య ఉప కార్యదర్శి యేసుపోగు బాలకృష్ణ మరియు మండల నాయకులు కళ్యాణపు నాగేశ్వరావు తమ్మరపు బ్రాహ్మయ జిల్లా యువజన నాయకులు ఉమ్మినేని రమేష్ కలిసి చెక్కులను అందజేసినారు. చెక్కుల అందుకున్న వారు ఇరుగు వీరబాబు , ఇరుగు నాగేష్ 60వేల రూపాయలు జెట్టెం వాని 27,500 వేల రూపాయలు పగడాల సక్కుబయమ్మ 25,500 రూపాయల చెక్కులను అందజేసినారు ఈ సందర్భంగా ఉమ్మినేని బాబు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పాటు అయినా తరువాత పేదవారికి ప్రభుత్వం నుంచి ఏదో విధంగా అయినా సహాయం అందుతూనే ఉంది ఇందిరమ్మ ఇళ్ళు కావొచ్చు సన్నాబియ్యం కావ్వొచ్చు ఉచిత విద్యుత్ అవ్వొచ్చు ఇలా గెలిచినా రెండు సవంత్సర%శీ% లు కూడా కాకుండానే ఎన్నో అభివృద్ధి పనులు పూర్తి చేసిన ప్రభుత్వం నికి డిప్యూటీ సీఎం మరియు ఆర్థిక ప్రణాళిక శాఖ మంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు కి ధన్యవాదములు తెలియజేసారు మండల్ నాయకులు కళ్యాణపు నాగేశ్వరావు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ళ పట్టాలు ఆడవాళ్ళకి ఉచిత బస్సులు రైతుల రుణమాఫీ 9000కోట్ల తో రైతు భరోసా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఉన్నాయి మన ప్రజా ప్రభుత్వం ఏర్పడినక అలాగే ఈరోజు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు రావడం ఎంతో ఆనందం గా వుంది అని పేదప్రజల బంధావుడు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కి ధన్యవాదములు తెలియజేశారు అలాగే చెక్కులను అందుకున్న లబ్ధిదారులు మల్లు భట్టి విక్రమార్క కి కృతజ్ఞతలు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు మంద తిరుమలరావు కొమ్ము స్వామిదాసు ఆధురి మనోజ్ గడ్డిపర్తి వెంకటేష్ యేసుపోగు సురేష్ జెట్టెం పుల్లయ్య కన్నేపోగు బాబు పాల్గొన్నారు

## సిపిఐ జిల్లా మహాసభలకు ముస్తాబైన మధిర

**మధిర, మహా:** ఈనెల 19,20 తేదీల్లో మధిర పట్టణం రెడ్డి గార్డెన్ లో జరిగే భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఖమ్మం జిల్లా 23వ జిల్లా మహాసభలకు మధిర పట్టణం ముస్తాబైంది. పార్టీ జిల్లా మహాసభల్లో భాగంగా సభను జయప్రదం చేయాలని బుధవారం పార్టీ శ్రేణులు మధిర పరిధిలోని ఆత్కూరు రింగ్ సర్కిల్ ఏరియా నుండి అంబేద్కర్ సెంటర్ వరకు జెండాలు, తోరణాలు,ఫ్లెక్సీలతో నగరాన్ని ముస్తాబు చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు మాట్లాడుతూ, జిల్లా మహాసభలకు సంబంధించి గత వారం రోజులుగా పార్టీ కార్యకర్తలతో కలిసి ఏర్పాట్లు పూర్తి చేసామన్నారు. దేశ ప్రజల సామాజిక,రాజకీయ,ఆర్థిక హక్కుల కోసం వందేళ్లుగా సుదీర్ఘమైన పోరాటాలను నడిపించిన సీపీఐ వందేళ్ళ స్ఫూర్తితో ఖమ్మం జిల్లా మహాసభలను జయప్రదం చేయడం కోసం పార్టీ శ్రేణులు సన్నద్ధమయ్యారు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ బోనకల్లు మండల కార్యదర్శి యంగల ఆనందరావు,జిల్లా నాయకులు ఎంఏ రహీం, తలారి రమేష్,జల్లా బ్రహ్మం, అన్నవరపు సత్యనారాయణ,రంగు నాగ కృష్ణ,కొండూరి నాగేశ్వరరావు,మల్లారం పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పల్లా రాజేశ్వరరెడ్డిని పరామర్శించిన వనమా రాఘవ

**భద్రాద్రి కొత్తగూడెం, జూలై 16 (మహా):** జనగామ శాసనసభ్యులు బి ఆర్ ఎస్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ పల్లా రాజేశ్వరరెడ్డి గత కొద్ది కాలం క్రితం ప్రమాదవశాత్తు గాయాలపాలై విశ్రాంతి తీసుకుంటున్న నేపథ్యంలో, బుధవారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వనమా రాఘవ ఆయనను పరామర్శించారు . ఆయనతో పాటుగా కొత్తగూడెం డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, యువజన నాయకులు బత్తుల మధు చందు, ముత్యాల ప్రవీణ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## ఓటు అడిగే హక్కు కాంగ్రెస్‌కే ఉంది

**కారేపల్లి, మహా :** ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తూ ఇందిరమ్మ సంక్షేమ పాలనను అందిస్తున్న కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికలలో ఓటు అడిగే హక్కు ఉందని డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలను సమాయత్తం చేయటానికి బుధవారం కారేపల్లిలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో దివాళా తీయించిన బీఆర్ఎస్‌ను ఎన్నికలలో ఓటు దెబ్బకొట్టాలని ప్రజలను కోరారు. ప్రజలకు ఏ ప్రభుత్వం అమలు చేయని సంక్షేమ పథకాలు కాంగ్రెస్ అమలు చేస్తుందన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందించి ఘనత రేవంత్‌రెడ్డి ప్రభుత్వానిదని కొనియాడారు. స్థానిక ఎన్నికలలో కార్యకర్తలు కలిసి కట్టుగా పార్టీ అభ్యర్థులకు పట్టం కట్టాలని కోరారు. ఈకార్యక్రమంలో సోసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు యడ్లపల్లి సంతోష్, దొబ్బల సౌజన్య, పగడాల మంజుల, బానోత్ రాంమూర్తి, ఇమ్మడి తిరుపతిరావు, మేదరి వీరప్రతాప్, గుగులోత్ భీముడు, గుగులోత్ శ్రీను, బానోత్ హీరాలాల్, ఎండీ.యాకూబ్‌అలీ, దారావత్ భద్రునాయక్, గడ్డం వెంకటేశ్వర్లు, అడ్డగోడ ఐలయ్య, బానోత్ దేవ్లానాయక్, మల్లెల నాగేశ్వరరావు, ఆలోత్ ఈశ్వరీనందరాజ్, గుగులోత్ హర్షానాయక్ , మేదరి రాజా,తదితరులు పాల్గొన్నారు.



## కెటిఆర్ ను కలిసిన కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్మన్ కాపు సీతాలక్ష్మి దంపతులు

**భద్రాద్రి కొత్తగూడెం, జూలై 16 (మహా):** బి ఆర్ ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావును కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్మన్ కాపు సీతాలక్ష్మి, తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ దంపతులు మర్యాద పూర్వకంగా కలిసారు.



# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం

### ఇది మాటల ప్రభుత్వం కాదు.. చేతల ప్రభుత్వం..

### నియోజక వర్గంలో మహిళా స్వయం శక్తి సంఘాలకు 3. 23 కోట్ల వడ్డీ లేని రుణాల పంపిణీ

### ఇందిరా మహిళా శక్తి సంబరాల సభలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**దమ్మపేట ,జూలై 16 మహా :** అశ్వరావుపేట నియోజకవర్గ పరిధిలో దమ్మపేట మండలం దమ్మపేట గ్రామంలో గిరిజన జూనియర్ కళాశాల మైదానం లో ఇందిరా మహిళా శక్తి సంబరాలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం నుండి అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ ఆధ్వర్యంలో అన్నపురెడ్డిపల్లి, అశ్వరావుపేట, దమ్మపేట, చంద్రుగొండ మరియు ములకలపల్లి మండలాల మహిళా స్వయం శక్తి సంఘాలకు ఆటల పోటీలు, ముగ్గుల పోటీలు, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం కళాశాల మైదానంలో ఏర్పాటుచేసిన సభకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన మరియు మహిళా శిశు సంక్షేమ మరియు వయోవృద్ధుల శాఖ అధికారిణి స్వర్ణలత లేనినా అశ్వరావుపేట నియోజకవర్గం పరిధిలో మహిళా స్వయం శక్తి సంఘాలు మరియు అంగన్వాడి కేంద్రాల ద్వారా మహిళల అభ్యున్నతకి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు మహిళలకు అందిస్తున్న ప్రోత్సాహకాల గురించి వివరించారు. అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో మహిళల సాధికారత కోసం ప్రభుత్వం చారిత్రక నిర్ణయాలు తీసుకుంటోంది అన్నారు. వడ్డీ లేని రుణాలు తో పాటు, మహిళల కోసం ప్రత్యేకంగా తీసుకువచ్చిన బీమా భద్రత పథకాలు, ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, రేషన్ కార్డులు, సబ్సిడీ బియ్యం వంటి పథకాలు నిజమైన సంక్షేమ పాలనకు నిదర్శనం, అని తెలిపారు. గత ప్రభుత్వం పాలనలో ఎనిమిది లక్షల కోట్ల అప్పు తెచ్చి కాళేశ్వరం, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ వంటి ప్రాజెక్టులు ఎంతో అద్భుతం అని చెప్పిన అవి ఏ పేదవాడికి ఉపయోగపడలేదని, పేదల జీవితాల్లో అసలు మార్పే రాలేదన్నారు. ఏ రాష్ట్ర ప్రభుత్వము చేయని విధంగా ప్రజల దీవెనలతో ఈ రోజు మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఆడబిడ్డలకు భరోసా ఇచ్చే ప్రభుత్వంగా రూపాంతరం చెందింది అన్నారు. గత ప్రభుత్వం 3075 కోట్లు పావలా వడ్డీకి సంబంధించిన బకాయిలు చెల్లించలేదని, ప్రభుత్వం ఏర్పడిన తర్వాత




రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకూ 865 కోట్లు పావల వడ్డీ కింద మహిళా సంఘాల ఖాతాల్లో జమ చేశామన్నారు. అదేవిధంగా, మహిళా సభ్యుల బీమా పథకాన్ని పునరుద్ధరించి, సహజ మరణానికి రూ.2 లక్షలు, ప్రమాద మరణానికి రూ.10 లక్షల బీమా భద్రత కల్పించినట్లు చెప్పారు. గత పాలనలో 18%-%60 ఏళ్ల వయస్సులో మాత్రమే మహిళా స్వయం శక్తి సంఘాల్లో సభ్యత్వం ఉండేదని, ఇప్పుడైతే 15-65 ఏళ్ల మహిళలు సభ్యులయ్యే అవకాశం కల్పించినట్లు మంత్రి తెలియజేశారు. ఇది లక్షలాది మంది మహిళలకు లబ్ధి చేకూరుస్తుందని చెప్పారు. పేదలకు ఇళ్ల నిర్మాణం ప్రధాన ప్రాధాన్యతగా తీసుకున్న ప్రభుత్వం మొదటి విడతలో అశ్వరావుపేట నియోజకవర్గానికి 4,500 ఇళ్లను మంజూరు చేసిందన్నారు. రాబోయే మూడున్నర సంవత్సరాల్లో రాష్ట్రవ్యాప్తంగా 4.5 లక్షల ఇళ్ల నిర్మాణం లక్ష్యంగా ముందుకు సాగుతామని వెల్లడించారు. అలాగే, మహిళల అభివృద్ధికి దోహదపడేలా వెయ్యి సోలార్ యూనిట్లు, పెట్రోల్ బంకుల నిర్వహణ, మహిళా సంఘాల పేరుపై బస్సుల కొనుగోలు వంటి ఆవిష్కరణాత్మక చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ఈ ఇందిరమ్మ ప్రభుత్వం లక్ష్యమని మంత్రి పొంగులేటి తెలిపారు. గత ప్రభుత్వం పేదవాడి పొట్ట నింపుకునే తెల్ల కార్డు ఇవ్వడం మర్చిపోతే ఈనాటి ఇందిరమ్మ ప్రభుత్వం రేషన్ కార్డ్ మాత్రమే కాకుండా దొడ్డు బియ్యం స్థానంలో ఆడబిడ్డలకి సన్నబియ్యం ఇస్తామని చెప్పి ఇస్తున్న ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం అని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో తాటాకు ఇల్లు ఉండే ప్రతి గూడాన్ని ప్రత్యక్షంగా చూసి పేదవాడి బాధలు ఆవేదనను తీర్చే విధంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. చాలా సంవత్సరాలుగా గిరిజన ప్రాంతంలో గిరిజనులు గిరిజన ఇతరులు సాగు చేస్తున్న పోడు భూమి దారులను ఇబ్బందులకు చేయవద్దని అధికారులు అత్యుత్సాహంతో వారిని ఇబ్బందులకు గురి చేస్తే ఉపేక్షించేది లేదని మంత్రి తెలిపారు. పేదవాడికి సాయం చేసే, వాడికి అండగా ఉండి పేదవాడి కన్నీరు తుడిచే ప్రభుత్వం పేదోడికి భరోసా ఇచ్చే ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వమని మంత్రి అన్నారు.

### మహిళల అభివృద్ధికే ప్రభుత్వం కట్టుబడి ఉంది

అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ మాట్లాడుతూ.. మహిళా శక్తి మహిళల సాధికారతను లక్ష్యంగా చేసుకొని ప్రభుత్వం ముందుకు వెళ్తోందని అన్నారు.ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోంది అన్నారు. గడపగడపకు నూతన ఇళ్లు నిర్మించి 'ఇందిరమ్మ రాజ్యం'ను తిరిగి తీసుకొస్తున్నాం, అని వివరించారు. "భూముల విషయంలో సంవత్సరాలుగా ఎదురవుతున్న సమస్యలకు భూభారతి ద్వారా ప్రక్షాళన స్థిరమైన పరిష్కారాలను తీసుకొస్తున్నాం తెలిపారు . దీనివల్ల రైతులకు, పేదలకు ఎంతో ఊరట కలిగింది అన్నారు.